

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

వైసీపీ దొంగలపై టీడీపీ-జనసేన పోరాడాలి. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి రెండు పార్టీలు కలిశాయి. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన పార్టీని ప్రజలు తరిమికొట్టాలి. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం. మేము చేతులు కలిపింది ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల కోసమే. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ-జనసేన పొత్తు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మాతో చేతులు కలపాలి. ప్రపంచాన్ని జయించే శక్తి తెలుగువారికి ఉంది. రాష్ట్రాన్ని బాగు చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాం. 2029కి విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం. - నారా చంద్రబాబునాయుడు

## వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం

**- ప్రశాంత్ కిశోర్**

హైదరాబాద్ (చైతన్యరథం): రాష్ట్ర ఎన్నికలపై రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయమని తన అంచనాను వెల్లడించారు. హైదరాబాద్లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పీకే పాల్గొన్నారు. గత ఎన్నికల్లో వైకాపా విజయానికి ఆయన ఇతోధికంగా పనిచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటి ఎన్నికలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# తాకట్టులో నవ్యాంధ్ర!

- భవిష్యత్‌ను ముంచేసిన జగన్ దా'రుణం'
- సచివాలయం తాకట్టుపై తెలుగుజాతి భగ్గు
- పక్కా ప్రణాళికతోనే వైసీపీ బరితెగింపు
- కట్టడం చేతకాదుకానీ.. అప్పులకు 'సిద్ధం'

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో నవ్యాంధ్ర ప్రజల ఉజ్వల భవిష్యత్‌కు చిహ్నాలుగా చేపట్టిన నిర్మాణాలనే -ప్రస్తుత సర్కారు బండి నడవడానికి 'ఇంధనం' చేసుకుంది. నవ్యాంధ్రను అప్పుల కుప్పగా మార్చి పరువు తీసిన జగన్ సర్కారు, రాజధాని భవనాలనూ తాకట్టు పెట్టడంపై తెలుగు ప్రజలు భగ్గుమంటున్నారు. చేతకాని అసమర్థ పాలనతో జగన్, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దింపేస్తున్నాడంటూ విపక్షాలు ఎందుకు గగ్గోలు పెడుతున్నాయో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైంది. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెరలేపి... ప్రాంతాలవారీ రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టిన ఘనమైన జగన్ సర్కారు ఘనకార్యాన్ని జనం దుమ్మెత్తిపోస్తున్నారు.

- మిగతా 2లో...




**వైసీపీ మేధావులు దీనికేం చెబుతారు?**

*యువనేత లోకేష్ సూటి ప్రశ్న*

**సచివాలయాన్ని తాకట్టుపెట్టే అధికారం ఎవరిచ్చారు?: దేవినేని**

**ఇక తాకట్టాంధ్రప్రదేశ్!**

*- గంటా ఆగ్రహం*

**జగన్ తాకట్టుపెట్టింది.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని**

- సచివాలయం తాకట్టుపై చంద్రబాబు విస్మయం
- ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జగన్‌పై విసుర్లు



50 కౌంట్‌డౌన్ కామెంట్రీ



నన్ను అంబోతు అంటున్నావ్. మాట్లాడేటప్పుడు నాలుక జాగ్రత్త చంద్రబాబూ. మీకు, మీ పార్టీకి రాష్ట్రంలో భవిష్యత్ లేదని తెలుసుకో. అంబటి రాంబాబు ఆగ్రహం

అంబోతుని అంబోతని
అనడమేగ.. అసలు యుక్తి!
అంబోతుని రాంబాబని
పిలవడమే.. అతిశయోక్తి!!

నిన్ను నువ్వు తెలుసుకొనుట
ఎంత గొప్ప రాంబాబూ..!
బురదజల్లు ప్రవీణలో
తిరుగులేని.. కాంబాబు!!

ఎవరి భవిత ఏమిటో
ఎవరు తేల్చి చెప్పగలరు..
చారిత్రక హీనులెవరో
తేల్చగలరు.. ఓటర్లు!!

ఎంత రంకె లేసినా..
కాయలేవు కాపు-నువ్వు
ఫ్యాను గాలి వీచేలా..
ఫలితాలేమార్చలేవు!!

-మహాదేవ

# కిలారి.. భలే కిలాడి!

- పొన్నూరు ఎమ్మెల్యే అక్రమాల బాగోతం
- అయిదేళ్లలో రూ.3 వేల కోట్లకు పడగ
- అవినీతిలో రిచెస్ట్ ఎమ్మెల్యేగా రికార్డు
- భూదందా, మైనింగ్ మాఫియా మామూలే
- వంద కోట్ల డ్వాక్రా రుణాలు హాంఫట్
- గుడినీ, లింగాన్నీ మింగేసిన వైనం
- కిలాడి దెబ్బకు వట్టిపోయిన పొన్నూరు



- వివరాలు 5 పేజీలో..

## 19మందితో బీసీ డిక్లరేషన్ కమిటీ

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడి ప్రకటన

- వివరాలు 3 పేజీలో..

## బీసీ ద్వేషి జగన్

- ఐదేళ్లలో వేధింపులు తప్ప ఏంచేశారు?
- బీసీల అణచివేత ఆయన అజెండా..
- నిధులూ ఇవ్వలేదు.. విధులూ ఇవ్వలేదు
- గొంతువిప్పిన బీసీలపై అక్రమ కేసులు..
- తెదేపాతోనే బీసీల అభివృద్ధి సాధ్యం
- బీసీలకు ఎమ్మెల్యే అనగాని బహిరంగ లేఖ

- వివరాలు 4 పేజీలో..

## 'వికసిత్ భారత్' దిశగా..

*కేంద్ర మంత్రిమండలి భేటీలో సమాలోచనలు*

4



## రా.. కదలిరా ఓ జన ఉప్పెన!

- అధికారపక్షాన్ని చీల్చిచెండాడిన చంద్రబాబు
- చెణుకులు, సామెతలతో ఆకట్టుకున్న ప్రసంగాలు
- టీడీపీ శ్రేణుల్లో ఉరకలెత్తిన ఉత్సాహం
- అడ్డంకులను దాటుకొని వస్తున్న జన ప్రవాహం
- కనిగిరి నుంచి ఎర్రమంచి వరకూ..



3

# తాకట్టులో నవ్యాంధ్ర!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసిన జగన్, తన చేతకానితనంతో 'నవ్యాంధ్ర భవిష్యత్‌ను తాకట్టులో పడేయడంపై గగ్గోలు మొదలైంది. గద్దెనెక్కిన దగ్గర్నుంచీ రాజధాని అమరావతిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి విధ్వంసానికి గురిచేసిన జగన్ సర్కారు, అదే రాజధానిలోని రాష్ట్ర సచివాలయాన్నీ తాకట్టుకు రాసిచ్చేయడం విస్మయానికి గురిచేస్తుంది.

రాష్ట్ర బడ్జెట్ రూ.2.86 లక్షల కోట్లు. అయినా పరిపాలనా బండి నడపలేక రూ.370 కోట్ల కోసం నవ్యాంధ్ర ప్రజల భవితకు ప్రతీక అయిన సచివాలయాన్ని తాకట్టు పెట్టడం జగన్ సర్కారు దా'రుణ' దాహానికి నిదర్శనమే. అమరావతిలో విడిగావున్న శాసన సభ, శాసనమండలి భవనాలు వినా.. సచివాలయంలోని ఐదు బ్లాకులను జగన్ సర్కారు తాకట్టు పెట్టడం జీర్ణించుకోలేని అంశం. క్షమించరాని నేరం. కొద్దిరోజుల కిందట – సచివాలయం సమీపంలోని అధికారుల నివాస భవనాలూ వార్తాంశమే అయ్యింది. నిర్మాణం పూర్తికాని భవనాల్లో అధికారులు నివసిస్తున్నారని, సీఆర్డీయేకు రూ.70కోట్లు అద్దె కూడా చెల్లించాలంటూ జీవో విడుదల చేసింది యంత్రాంగం. ఈ జీవో వెనుక చీకటి కోణమేదో దాగివుందని తెలుగుదేశం అప్పుడే అనుమానించింది, నిలదీసింది. నిర్మాణం పూర్తికాని భవనాల్లో నివాసం ఉండటమేంటి? దానికి అద్దె చెల్లించడమేమిటంటూ వైసీపీ సర్కారును తెదేపా నిలదీసింది. వైసీపీ బాగోతాన్ని పార్టీ తరఫున జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ఎండగట్టారు. –నిర్ణీత గడువు




లోగా నిర్మాణాలు పూర్తికాకపోతే తీసుకున్న అప్పు మొత్తం తిరిగి చెల్లించాలనే షరతుతో రుణం సేకరించి ఆ నిర్మాణాలు చేపట్టారు. అప్పుకట్టలేక, నిర్మాణాలు పూర్తి చేయలేక.. పెనాల్టీలు కట్టాల్సి వస్తుందన్న భయంతో ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు జీవోలకు ఉపక్రమించిందనే అంతా భావించారు. కాని –ఇప్పుడు అసలు విషయం బయటపడింది. ఈ భవనాలనూ తాకట్టుపెట్టి అప్పు తెచ్చేందుకే 'అద్దె' నాటకాన్ని తెరపైకి తెచ్చిందన్న విషయం స్పష్టమవుతోంది. సచివాలయ భవనాల తాకట్టు అనంతరమే... అధికారుల భవన సముదాయాలనూ తాకట్టు పెట్టి అప్పు తెచ్చే ఆలోచనలో ఉన్నట్టు అర్థమవుతోంది. రాష్ట్రంలో లిక్కర్ వ్యాపారాన్ని తాకట్టు పెట్టి రూ.48వేల కోట్ల అప్పులు తెచ్చారు. వైజాగ్‌లో 13 ప్రభుత్వ ఆస్తులు, భవనాలు, భూములు, కాలేజీలు తాకట్టు పెట్టి ఏపీఎస్డీసీ ద్వారా రూ.25 వేల కోట్లు అప్పులు తెచ్చారు. రోడ్లు, భవనాల శాఖ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.7000 కోట్లు తెచ్చుకున్నారు. చివరికి.. రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకుంటే తప్ప పూట గడవని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారు.



## వైసీపీ మేధావులు దీనికేం చెబుతారు?

### యువనేత లోకేష్ సూటి ప్రశ్న

అమరావతి (చైతన్యరథం): గత అయిదేళ్లుగా సీఎం జగన్ తెస్తున్న అప్పులను చూసి తలపండిన ఆర్థికవేత్తలకు సైతం మైండ్ బ్లాంక్ అవుతోందని, రాష్ట్రాన్ని రూ.12.5 లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు ఏకంగా సెక్రటేరియట్‌ను తాకట్టుపెట్టారన్న వార్త చూసి షాక్‌కు గురయ్యానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన అమరావతిలో మీడియతో మాట్లాడుతూ.. ఏపీని అప్పులకుప్పగా మార్చి మరో శ్రీలంకలా మార్చేస్తున్నారని అంటే ఒంటికాలిపై లేచిన వైసీపీ మేధావులు దీనికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఏపీ సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్ పనితనాన్ని చూశాక శ్రీలంకతో పోల్చడం ఏమాత్రం సరికాదని అన్పిస్తోందని నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఎంత ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా శ్రీలంక తమ పాలనాకేంద్రాన్ని తాకట్టుపెట్టలేదన్నారు. ఇంతకంటే దిగజారదు అనుకున్న ప్రతిసారీ మరో మెట్టు దిగిపోతూ ఆంధ్రప్రదేశ్ పరువును అంతర్జాతీయస్థాయిలో మంటగలుపుతున్న ఈ ముఖ్యమంత్రిని ఏమనాలో, ఎవరితో పోల్చాలో మాటలు రావడం లేదని.. మీరైనా చెప్పండి ప్లీజ్! అంటూ లోకేష్ వ్యాఖ్యానించారు.



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ తాకట్టుపెట్టింది కేవలం సచివాలయ భవనాలను కాదు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా

## జగన్ తాకట్టుపెట్టింది.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని

### సచివాలయం తాకట్టుపై చంద్రబాబు విస్మయం • ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జగన్‌పై విసుర్లు

చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, 'రాష్ట్రానికి ఎంత అవమానకరం. ఎంత బాధాకరం. ఎంత సిగ్గుచేటు జగన్‌రెడ్డీ! ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు గుండెకాయలాంటి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడమా? రూ.370 కోట్లకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, ఒక రాష్ట్రపాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టడం అంటే ఏంటో నీకు తెలుసా?' అని విస్మయం వ్యక్తం చేశారు. 'నువ్వు తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, నువ్వు నాశనం చేసింది సమున్నతమైన ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ని' అని దుయ్యబట్టారు. –'ప్రజలారా, అసమర్థ, అహంకార, విధ్వంస పాలనలో మనం ఏం కోల్పోతున్నామో ఒక్కసారి ఆలోచించండి' అని తెదేపా అధినేత చంద్రబాబు ఎక్స్ (ట్విటర్) వేదికగా సూచించారు.

## జీఎంసీ బాలయోగికి నివాళి

అమరావతి (చైతన్యరథం): లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాలయోగి దేశానికి, పార్టీకి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈమేరకు 'ఎక్స్' (ట్విటర్)లో పోస్ట్ పెడుతూ, ఒక సాధారణ దళిత రైతు కుటుంబంలో పుట్టి.. లోక్‌సభకు స్పీకర్‌గా పనిచేసిన ఘనతను బాలయోగి సాధించారని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల కోసం ఆయన సేవలందించారని, కోనసీమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.




## సచివాలయాన్ని తాకట్టుపెట్టే అధికారం ఎవరిచ్చారు?: దేవినేని



ఎవరి ఆస్తులని సచివాలయాన్ని జగన్ తాకట్టు పెట్టారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్‌ని, హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌ని, ఇడుపులపాయిలోని ఎస్టేట్‌ను, కడపలోని ఎస్టేట్‌ని, మద్రాస్, కోయంబత్తూరు సముద్ర తీరాన ఉన్న భవనాలు, బెంగళూరులోని భవనాలను తాకట్టు పెట్టాలిగానీ ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టడానికి జగన్‌కు అధికారం ఎవరిచ్చారని దేవినేని నిలదీశారు. ఆదివారం తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నవరత్నాల విడుదల సమయంలో, మేనిఫెస్టోలో, పాదయాత్రలో జనాలకు ముద్దులు పెట్టేటప్పుడు ప్రభుత్వ భవనాలను తాకట్టు పెడతానని చెప్పలేదని ఎద్దేవా చేశారు. ఇటీవల వైజాగ్‌లో 24 ప్రభుత్వ ఆస్తులు, భవనాలు, కాలేజీలు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పులు తెచ్చారు. తెచ్చి ఏంచేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బీ ఆస్తులన్నీ తాకట్టు పెడుతున్నారు. రోడ్లకు 7 వేల కోట్లు అప్పు తెచ్చారు. ఆ సొమ్ము ఏంచేశారో కూడా ప్రజలకు తెలియాలన్నారు.

## ఇక తాకట్టాంధ్రప్రదేశ్!

### -మాజీ మంత్రి గంటా ఆగ్రహం



విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీ సచివాలయం తాకట్టుపై మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నమొన్నటి వరకు ప్రభుత్వ భవనాలు తాకట్టు పెట్టేశారని... ఇప్పుడు ఏకంగా రాష్ట్ర సచివాలయాన్నే తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా గంటా స్పందిస్తూ.. అప్పుల ఊబిలో మునిగిపోయిన శ్రీలంక కూడా తమ పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టలేదని కానీ ఇది ఒక జగనన్నకు మాత్రమే సాధ్యమనేలా అన్నింటిని తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ జగన్‌కు ఇంకో అవకాశం ఇస్తే శ్రీహరికోట, సాగర్ డ్యాం, శ్రీశైలం డ్యాం, పోలవరం డ్యాంలను కూడా తాకట్టు పెట్టేస్తారేమో అన్నారు. టిడ్కో ఇళ్లు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లు కూడా సరిగా పూర్తి చేయలేదని... చెత్త పన్నుతో సహా రకరకాల పన్నులతో రూ.లక్షల కోట్లు ప్రజలపై బాదారని విరుచుకుపడ్డారు. ఇలా ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఇప్పటికే ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారని మండిపడ్డారు. ఇప్పుడు మరో రూ.370 కోట్ల అప్పుకోసం రాష్ట్ర సచివాలయ సముదాయాన్ని బ్యాంకుకు తాకట్టు పెట్టి రాష్ట్ర ప్రతిష్ఠ మంటకలిపారన్నారు.

చైతన్యరథం

# రా.. కదలిరా ఓ జన ఉప్పెన!



- అధికారపక్షాన్ని చీల్చిచెండాడిన చంద్రబాబు
- చెణుకులు, సామెతలతో ఆకట్టుకున్న ప్రసంగాలు
- టీడీపీ శ్రేణుల్లో ఉరకలెత్తిన ఉత్సాహం
- అడ్డంకులను దాటుకొని వస్తున్న జన ప్రవాహం
- కనిగిరినుంచి మొదలై ఎర్రమంచిలో ముగుస్తూ..

అమరావతి (చైతన్యరథం): 'రా..కదలి రా' అంటూ టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుకు రాష్ట్ర ప్రజలు ఉప్పెనలా కదలివచ్చారు. రాష్ట్రంలో 25పార్లమెంట్ నియోజక వర్గాల్లో నిర్వహించతలపెట్టిన 25 సభలు నేటి పెను కొండ సభతో ముగుస్తాయి. జనవరి 5న ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కనిగిరిలో ప్రారంభమైన 'రా...కదలి రా' సభ మొదలుకొని శనివారం జరిగిన దాచేపల్లి సభవరకు జనం వెల్లువెత్తారు. అధికారపక్షం వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు అధికా రంలోకి వస్తే తాము ఏ చేయబోతున్నామనే భరోసా ఇవ్వడంతో 'రా..కదలి రా' సభల ద్వారా చంద్రబాబు సూపర్ సక్సెస్ అయ్యారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందు ప్రారంభించిన సభల్లో గత ఎన్నికల సభలకు భిన్నంగా చంద్రబాబు ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటినుండి రాష్ట్రాన్ని సర్వనా శనం చేసిన తీరును వివరిస్తూనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు నినాదమే లేకుండా చేశారు. ప్రతి సభలోనూ ఇనుమడించిన ఉత్సాహంతో ఒక్కో సభలో గంటకు పైగా సభా వేదికంతా కలియతిరుగుతూ చంద్రబాబు చేసిన ప్రసంగాలు ప్రజల్లో ఉత్తేజాన్ని నింపడమే కాదు, సమరోత్సాహాన్నిచ్చాయి. ముఖ్యంగా చంద్రబాబు ప్రసంగాలు కొత్త ఒరవడిలో సాగాయి.

## చెణుకులు, సామెతలు, పంచ్ డైలాగ్‌లు

గత చంద్రబాబు ప్రసంగాలకు 'రా...కదలి రా' సభలో చేసిన ఉపన్యాసాలకు తేడా కనిపించింది. సభికుల్లో ఉత్సాహాన్ని నింపుతూ'తమ్ముళ్లూ మీరే మంటారు?' అంటూ వారి దగ్గరనుండే సమాధానాలు చెప్పిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. ముఖ్యంగా ఆయన ప్రసంగాల్లో చెణుకులు, సామెతులు, పంచ్ డైలాగ్‌ల ధాటికి అధికారపక్షం ఉక్కిరిబిక్కిరైంది. సుమతీ శతకాలు, పురాణాలు, ఇతిహాసాలను కోట్ చేస్తూ వేసిన పంచ్ డైలాగ్‌లకు వైసీపీకి నినాదాలే కరు వయ్యాయి. సిద్ధం అనే స్లోగన్‌తో ప్రజల్లో కెళ్లాలని జగన్ భావించిన తరుణాన్నే మిమ్మల్ని ఓడించడానికి అన్నివర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారంటూ ఆ నినాదాన్ని తుత్తునియలు చేశారు. భీమిలి సిద్ధం సభలో జగన్‌రెడ్డి మాట్లాడుతూ పద్మవ్యూహంలో తాను అభిమన్యుడిని కాదు.. అర్జునుడును అంటూ చెప్పగా... నీవు అర్జునుడువు కాదు భస్మాసురుడివి అంటూ ఎద్దేవా చేశారు. అంతటితో ఆగక ప్రజలస నెత్తిన చేయి ఎలా పెట్టాడు... చివరికి జగన్‌రెడ్డి నెత్తిన తానే చేయి పెట్టుకొని భస్మం అయిపోనున్నాడని సోదాహరణంగా వివరించి జగన్‌ను ఆత్మ రక్షణలో పడేశారు. మీబిడ్డను.. మీబిడ్డను.. అని ప్రతి సభలో జగన్ చెబుతూంటే అతను మీ బిడ్డ కాదు క్యాన్సర్ గడ్డ అంటూ చంద్రబాబు చీల్చి చెండాడారు. అనేక రకాలుగా పంచ్ డైలాగ్‌లతో హోరెత్తించారు. తాను విశ్వసనీయతకు మారు పేరు అని, 98శాతం హామీలను అమలు చేశానని జగన్ చెబుతుంటే వాటిని కౌంటర్ చేస్తూ జగన్ ఇచ్చిన హామీలను పెద్ద పెద్ద స్క్రీన్లపై వీడియోల్లో ప్రదర్శించి మద్యపాన నిషేధం అమలు చేశావా? ప్రత్యేక హోదా తెచ్చావా? పోలవరం కట్టావా? బాబాయి హంతకులను అరెస్ట్ చేశావా? అంటూ చంద్రబాబు సంధించిన ప్రశ్నలు ప్రజలందర్నీ ఆలోచింపచేలా చేశాయి, అధికారపక్షాన్ని నోరెత్తకుండా చేశాయి.

## స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు

జగన్‌రెడ్డి సిద్ధం పేరుతో ఇప్పటికి మూడు ప్రాంతాల్లో మూడు సభలు నిర్వహించారు. చుట్టుపక్కల ఉన్న ఐదారు జిల్లాల నుండి ప్రజలను భయపెట్టి, ప్రలోభపెట్టి తరలించారు. ప్రభుత్వ యంత్రాంగాన్నంతా వాడారు. కానీ సభలు మాత్రం వెలవెలబోయాయి. సభలు జరుగుతుండగానే ఇష్టంలేకుండా వచ్చిన జనం జారుకున్నారు. కానీ 'రా...కదలి రా' సభలకు జనం స్వచ్ఛందంగా తరలివచ్చారు. ప్రభుత్వం బస్సులు ఇవ్వకపోయినా ఎవరి వాహనాలను వారే ఏర్పాటు చేసుకొని తరలివచ్చారు. ఐదారు జిల్లాలకు కలిపి నిర్వహించిన సిద్ధం సభల కన్నా ఒక పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జరిగిన 'రా..కదలి రా' సభలకే ఎక్కువమంది ప్రజలు తరలివచ్చారు. వచ్చినవారు సభ పూర్తయ్యేవంత వరకు సావధానంగా ఉపన్యాసాలన్నీ విన్నారు. చంద్రబాబు ఇచ్చిన స్ఫూర్తి, ఉత్సాహంతో తిరిగి వెళ్లిపోయారు. సభల్లో చంద్రబాబు చేసిన ప్రసంగాల సారంశాన్నే తమ తమ గ్రామాల్లో ప్రజల మధ్య ప్రచారంలో పెడుతున్నారు.

మొత్తంగా చూస్తే 'రా...కదలి రా' సభలు అధికార పక్ష వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేయబోయే పనుల గురించి ప్రజల్లో చైతన్యాన్ని నింపడంలో సూపర్ సక్సెస్ అయ్యాయి. ప్రజలు ఈ సభల ద్వారా ఉత్సాహం ఉరకలు వేస్తున్న కొత్త చంద్రబాబును చూశారు. ఇదే చైతన్యాన్ని, స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా నింపేందుకు, మీకు అండగా నేనున్నానని మరింత భరోసా ఇచ్చేందుకు ఈనెల 6వ తేదీ నుండి చంద్రబాబు వినూత్నంగా 'ప్రజాగళం' యాత్ర చేపట్టబోతున్నారు. మొదటి విడతలో పది పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర చేపడతారు. ప్రజల నుండి సమస్యలపై పత్రాను స్వీకరించి అధికారంలోకి రాగానే వాటిని సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇవ్వనున్నారు.

## స్థానిక అంశాలకు ప్రాధాన్యత

గతంలో చంద్రబాబు ప్రసంగాలు అధికంగా రాష్ట్ర స్థాయి సమస్యలను ఎలుగెత్తి చాటేలా, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అక్రమాలు, అన్యాయలను తూర్పారపట్టేలా సాగాయి. కానీ 'రా..కదలి రా' సభల్లో మాత్రం చంద్ర బాబు ఒరవడి మార్చారు. ఒకవైపున వైసీపీ ప్రభుత్వ అవినీతి, అసమర్థతను ఎండగడుతూనే స్థానిక సమస్య లను వెలుగులోకి తెచ్చారు. స్థానికంగా వైసీపీ నేతలు చేస్తున్న దోపిడీని వివరించారు. తమ ప్రభుత్వం అధికా రంలోకి వస్తే స్థానికంగా ఉన్న సమస్యలను ఎలా పరి ష్కరిస్తామో సోదాహరణంగా వివరించారు. ఈ ఒరవడి లో సాగిన ఉపన్యాసాలు ప్రజలను విశేషంగా అకట్టు కున్నాయి. ఆయా అంశాలను చంద్రబాబు ప్రస్తావించి నప్పుడు సభికుల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిం చింది. దాచేపల్లి సభలో చంద్రబాబు మాట్లాడుతూ పల్నాడులో వైసీపీ చిన్న సైకోల అరాచకాలకు అడ్డు కుంటున్న తెలుగు తమ్ముళ్లకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టీడీపీ- జనసేన పొత్తును కూడా చంద్రబాబు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. చంద్రబాబు సభలకు జనసైనికులు కూడా పెద్దఎత్తున తరలివచ్చారు. పుసుపు, తెలుపు జెండాల రెపరెపలతో సభా ప్రాంగాణాలు తళతళలాడాయి. టీడీపీ- జనసేన పొత్తు పెట్టుకోగానే వైసీపీ నేతలకు ఫ్యాంట్లు తడిచిపోయాయంటూ చంద్రబాబు చేసిన ప్రసంగాలకు సభికుల నుండి పెద్దఎత్తున స్పందన లభించింది. ఇప్పటి వరకు 24 సభల్లో మాట్లాడిన చంద్రబాబు ఏ సభకు, ఆ సభకు ప్రసంగం ప్రత్యేకంగా ఉండేలా చూసుకున్నారు. ఆరోజు నాటి రాజకీయ పరిణామాలపై తమ వైఖరిని ప్రకటిస్తూ అధికార పక్షాన్ని ఇరాకటంలో పెట్టారు. శనివారం కనపర్తిపాడు, దాచేపల్లి సభల్లో మాట్లాడుతూ బాబాయిని చంపిందేవరో చెప్పాలంటూ చేసిన ప్రసంగం ప్రజల్లోకి సూటిగా వెళ్లింది.

## 19 మందితో బీసీ డిక్లరేషన్ కమిటీ

### తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడి ప్రకటన

అమరావతి(చైతన్యరథం): బీసీలను సాధికారత దిశగా తీసుకెళ్లేందుకు తెలుగు దేశం పార్టీ ప్రకటిం చనున్న బీసీ డిక్లరేషన్ కోసం 19మందితో ఏర్పాటు చేసిన కమిటీని ఆదివారం ప్రకటించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు కమిటీని నియమించామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ కమిటీలో పార్టీ పొలిట్‌బ్యూరోలు యనమల రామకృష్ణుడు, చింత కాయల అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, కాలువ శ్రీనివాసలు, పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కాకినాడ - అమలాపురం పార్లమెంట్ సమన్వయకర్త బందారు సత్యన్నారాణ మూర్తి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు దువ్వారపు రామారావు, గౌతు శిరీష, పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు బీకే పార్థసారథి, కొణకళ్ల నారాయణరావు, కూన రవికుమార్, పార్టీ క్రమశిక్షణా సంఘం కేంద్ర సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వర రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మల కిష్టప్ప, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస యాదవ్, జనసేన విజయవాడ పట్టణాధ్యక్షుడు పోతినేని మహేష్, జనసేన రాష్ట్ర కార్యదర్శి చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

# జగన్ పేకప్‌కు ప్రణాళిక!



- విశాఖనుంచి అమలుకు అవకాశం
- రిషికొండకు మకాం మార్చేది అందుకే
- త్వరలోనే విశాఖ ప్యాలెస్‌కు జగన్ ఫ్యామిలీ
- అటునుంచటే లండన్‌కు చెక్కేసే ఛాన్స్
- సంచనల వ్యాఖ్యలు చేసిన దేవినేని
- సచివాలం తాకట్టు హక్కు ఎవరిచ్చారని నిలదీత

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల ఫలితాల అనంతరం జగన్ రాష్ట్రంనుంచి పేకప్ చెప్పేయడానికి అద్భుతమైన ప్రణాళిక రచించుకున్నాడని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు.విశాఖకు తలమానికమైన రుషికొండకు గుండు కొట్టి, రూ.500కోట్లు ఖర్చుతో ప్యాలెస్ కట్టించుకున్నది ప్రణాళికలో అంతర్భాగమన్నారు. అలాగే, విజయవాడ నుంచి సింగపూర్ వెళ్లే విమానాన్ని విశాఖ నుంచి వెళ్లేలా షెడ్యూల్ మార్చింది కూడా అందుకేనన్నారు. కొద్ది రోజుల్లోనే విశాఖ క్యాంపు ఆఫీసుకు జగన్‌ఫ్యామిలీ మకాం మార్చనుందని, ఎన్నికల అనంతరం జగన్ పేకప్ చెప్పేసి లండన్‌కు చెక్కేయడం ఖాయమని దేవినేని జోస్యం చెప్పారు. మంగళగిరిలోని తెలుగు దేశం జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన జగన్ పాలనా ధోరణిపై విరుచుకుపడ్డారు. రాజధాని భూముల త్యాగాలకు సిద్ధపడిన రైతులు జగన్ అఘాయిత్యాల కారణంగా కొందరు జైళ్లకెళ్తే, మరికొందరు గుండెపోటుతో మరణించారని గుర్తుచేశారు.అలాంటి త్యాగాల భూముల్లో నిర్మితమైన సచివాలయం, భవనాలను తాకట్టుపెట్టే హక్కు జగన్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రం నెత్తిన 12లక్షల కోట్ల అప్పు గుదిబండ పెట్టిన జగన్, రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి ఏంటో చూపించాలన్నారు. తెదేపా హయాంలో చంద్రబాబు 68 వేల కోట్లతో పెండింగ్ అప్రాజెక్టులను పరుగులు పెట్టించారన్నారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు 72 శాతం పూర్తి చేస్తే, జగన్ అనేక ప్రాజెక్టులను పడకేయించారన్నారు. నిన్న విశాఖ ప్రభుత్వ కార్యాలయాలు, నేడు రాష్ట్ర సచివాలయం, రేపు ప్రయివేట్ భూములు.. ఇలా జగన్ తాకట్టుల పాలన ఇంకెంతకాలమని నిలదీశారు.

ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు, చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీలు.. ఇలా జగన్ బాదుడుతో జనం విలవిల్లాడుతున్నారని దేవినేని మండిపడ్డారు. సెంటు పట్టా సాకుతో జగన్ రూ.7వేల కోట్లు లూటీచేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాడు-నేడు పథకం కింద రంగులు వేయడం, ప్రహరీగోడ, మట్టి, ప్లాస్టింగ్ పనుల్లో ఎంత లూటీ చేశారో ప్రజలకు తెలుసన్నారు. కోర్టులో కేసులువేయడానికి వందలకోట్లు వెచ్చిస్తోన్న జగన్, రాయలసీమకు, రైతాంగానిం మొండి చేయి చూపించి సీమ ద్రోహి,రైతు ద్రోహిగా మిగిలాడని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో రోడ్ల దుస్థితి చూస్తుంటే జాలేస్తోందని, రోడ్లపై ప్రయాణిస్తున్న జనం ఆస్పత్రుల పాలవుతున్నారని దుయ్యబట్టారు. రక్తసిక్తమవుతున్న రోడ్లను చూసీ-జగన్‌కు చీమకుట్టినట్టు కూడా లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో రోడ్ల అభివృద్ధిపై దృష్టిపెట్టిన పాపాన పోలేదని, ఆర్అండ్‌బి, పంచాయితీ రోడ్లపై ఒక్కసారి ప్రయాణం చేస్తే ఎంత నరకమో జగన్‌కే అర్థమవుతుందన్నారు. ఇక చెత్తపై పన్నువేసి జనాన్ని చిత్తక్కొట్టే ఏకైక ముఖ్యమంత్రి జగనేనని ఎద్దేవా చేశారు. చెత్త పన్ను, చెత్త ప్రభుత్వం, జగన్‌వి చెత్త పనులంటూ దేవినేని దుమ్మెత్తిపోశారు.దళారులతో కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకుంటున్న జగన్-9సార్లు విద్యుత్, 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజల వెన్ను విరిచాడని ఆగ్రహించారు. చేతకాని పాలనతో అందినకాడికి అప్పులు చేసి - రాష్ట్ర ప్రజల నెత్తిన తలసరి 8 లక్షల అప్పు పెట్టిన జగన్‌ను క్షమించలేమన్నారు.

హూ కిల్డ్ బాబాయి అని జనం హోరెత్తిస్తుంటే జగన్ మౌనం పాటించడంలో అర్థమేంటని దేవినేని ప్రశ్నించారు. బహిరంగంగా అక్రమాలకు పాల్పడుతూ, హంతకులకు రక్షణ కల్పిస్తున్న జగన్ కోర్టుల నుంచి తప్పించుకోవచ్చేమోగానీ, ప్రజాకోర్టు నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ మద్యం సీసాల్లో నాసిరకం జగన్ బ్రాండ్లను నింపి, అక్కచెల్లెమ్మల పుస్తెలు తెంపిన పాపం ఊరికేపోదని, జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## తెదేపాదే గెలుపు

ఎన్నికల సంగ్రామం ఎప్పుడు జరిగినా తెలుగు దేశానిదే గెలుపని దేవినేని ధీమా వ్యక్తం చేశారు. జగన్ దోపిడి, అవినీతికి రాష్ట్ర ప్రజలు ఫుల్‌స్టాప్ పెడతారన్నారు. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోస్యం చెప్పారు.'నా వ్యాఖ్యలు వినో, చూసో జగన్ టీవీలు పగులగొడతాడో లేక చెంచాలతో తిట్టిస్తాడో చూడాలని మాజీ మంత్రి దేవినేని సినిమాటిక్ ఛలోక్తి విసిరారు.

చైతన్యరథం

# బీసీ ద్వేషి జగన్

- ఐదేళ్లలో వేధింపులు తప్ప ఏంచేశారు?
- బీసీల అణచివేత ఆయన అజెండా..
- నిధులూ ఇవ్వలేదు.. విధులూ ఇవ్వలేదు
- గొంతువిప్పిన బీసీలపై అక్రమ కేసులు..
- తాతా రాజారెడ్డినుంచీ అదే పంథా
- తెదేపాతోనే బీసీల అభివృద్ధి సాధ్యం
- బీసీలకు ఎమ్మెల్యే అనగాని బహిరంగ లేఖ



అమరావతి (చైతన్యరథం): పెత్తందారీతనం, నియంతృత్వపోకడకు మారురూపం జగన్‌రెడ్డి. బలహీన వర్గాల పొడగిట్టని అహంభావి. గడచిన ఐదేళ్లలో బీసీలకు సముచితస్థానం ఇవ్వలేకపోయాడు. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా బీసీలను ప్రోత్సహించిన దాఖలాలు లేనేలేవు. బీసీ నేతలకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని వ్యక్తి. జగన్ హయాంలో అక్రమ కేసులతో వేధింపులు, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కొల్లగొట్టడంలాంటి చర్యలు.. బీసీలపై అతనికుండే చిన్నచూపును బట్టబయలు చేస్తున్నాయి -అని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 5న తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్న సందర్భంలో.. బీసీలకు ఎమ్మెల్యే అనగాని బహిరంగ లేఖ విడుదల చేశారు. బీసీలు సంఘటితంగా భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని లేఖలో పొందుపర్చారు. ముఖ్యమంత్రిగా జగన్ హయాంలో బీసీలు -ప్రభుత్వ ప్రేరేపిత దురాగతాలకు ఎలా బలైపోయారో లేఖలో విస్పష్టంగా పేర్కొన్నారు. లేఖలో అనగాని వెల్లడించిన అంశాలను పరిశీలిస్తే -బీసీలు ఎక్కడ ఎక్కువుంటే అక్కడ జగన్ తన సొంత సామాజికవర్గ వ్యక్తులకు పెత్తనం అప్పజెప్పి బీసీలను అణగదొక్కుతున్నాడు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా వుండే బలహీన వర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేసి.. సొంత వర్గానికి సంపద దోచిపెట్టడంపైనే జగన్‌రెడ్డి దృష్టి పెట్టాడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచీ అండగా ఉంటూ.. ప్రభుత్వ అవినీతి అక్రమాలపై ధైర్యంగా పోరాడుతున్న బలహీనవర్గాలపై జగన్‌రెడ్డి కత్తిగట్టాడు. అక్రమ కేసులు, దాడులతో బీసీలను అణగదొక్కిన చర్యలు ..వైసీపీ ఏలుబడిలో లెక్కలేనన్ని.

**తాత రాజారెడ్డి హయాంనుంచీ..**

చేనేత వర్గానికి చెందిన జింకా వెంకట నర్సయ్యను దారుణంగా హత్యచేసి, ఆయన బైరటీస్ గని ఆక్రమణతో జగన్ తాత రాజారెడ్డి ప్రారంభించిన పెత్తందారీ, దోపిడీ ప్రస్థానం అప్రతిహతంగా నేటికీ కొనసాగడం బీసీలు ఎన్నటికీ మరువలేరు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను చంద్రబాబు 10శాతం పెంచితే, అహంభావి జగన్ దానికి కోతపెట్టి 16,800మంది బీసీలను రాజకీయ ప్రాతినిధ్యానికి దూరం చేశాడు. గత ఐదేళ్లుగా బీసీలపై జరుగుతున్న నిరంతర దాడులు, వందలాది హత్యలు దేనికి తార్కాణం?. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య యాదవ్‌వంటి ఎంతోమంది బీసీలు నిర్దాక్షిణ్యంగా హత్యకు గురైనా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నోరు విప్పి ఖండించి, వాటిని ఆపడానికి ప్రయత్నించిన పాపాన పోలేదు. సామాజిక న్యాయమంటూ నిరంతరం కపట నాటకాలు ప్రదర్శించే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనుసన్నల్లో బీసీ మంత్రులకు ప్రత్యక్ష్యంగా జరిగిన పలు అవమానాలను రాష్ట్ర ప్రజానీకం ప్రత్యక్షంగా చూసింది. తన సామాజిక వర్గానికి చెందిన సామంతుల ముందు బీసీ మంత్రులు మోకరిల్లడం, కూర్చోవడానికి కనీసం వారికి కుర్చీకూడా ఇవ్వక పోవడంతో సభాంతం వరకు బేలగా నిలుచుండిపోయిన ఘట్టాలు బీసీల మనసుల్లో ఎన్ని నాటుకుపోలేదు. బీసీలు ఎక్కువగా ఉండే జిల్లాలన్నింటిపై పెత్తనం సాగించేందుకు తన సామాజిక వర్గంవారిని నియమించుకున్న ముఖ్యమంత్రిని వంచనకు గురైన బీసీలు ఎన్నటికీ నమ్మలేరు. జగన్‌రెడ్డి ధన దాహానికి అధికంగా బలైంది, బలవుతున్నది బలహీన వర్గాలే. ఇళ్ల పట్టాల పేరుతో 8వేల ఎకరాల బీసీల భూములు లాక్కున్నాడు. ఉచిత ఇసుక రద్దుచేసి ఉపాధి లేకుండా చేశాడు. అన్న క్యాంటీన్లను దెబ్బతీసి నోటి దగ్గరి కూడునూ దూరం చేసిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డి. బీసీలకు మెరుగైన విద్య అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య లాంటి పథకాలు, పారిశ్రామిక వేత్తలుగా మార్చే రాయితీలు రద్దుచేసి వారిని ఎదగనీయకుండా అణగదొక్కడం జగన్‌రెడ్డి పెత్తందారీ, ఫ్యాక్షన్ మనస్థత్వానికి నిదర్శనం. అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక రద్దుచేసి 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డున పడేసి, వంద మందికి పైగా కార్మికుల ఆత్మహత్యలకు కారణం జగన్‌రెడ్డి పెత్తందారీ, దోపిడీ మనస్తత్వం కాదా? నామినేటెడ్ పదవులు, పనుల్లో 50శాతం వాటా బీసీ, ఎస్సీ, ఎస్టీలకే అప్పగిస్తామని చెప్పిన జగన్‌రెడ్డి 90శాతానికి పైగా పదవులు, పనులు సొంత వర్గానికి కేటాయించి తన పెత్తందారీ వక్రబుద్ధిని బయటపెట్టుకున్నాడు. వందలాది మందిని సలహాదారులుగా నియమించుకుని బలహీనవర్గాల వారికి అందులో స్థానమే లేకుండా చేశాడు. పైగా సలహాదారులుగా బీసీలు పనికిరారంటూ అసెంబ్లీ సాక్షిగా వ్యాఖ్యానించడం పెత్తందారీతనం కాదా? బీసీ భవన్లను అర్ధాంతరంగా నిలిపివేయడం, బడ్జెట్లో కేటాయించిన నిధులు సైతం దారి మళ్లించడం, బీసీ రిజర్వేషన్లలో కోత విధించి 16,800 పదవులు దూరం చేయడం, విదేశీ విద్య, ఆదరణలాంటి బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేయడం వంటివి బీసీలపట్ల జగన్‌రెడ్డి చిన్న చూపునకు అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు రాజప్రాసాదాల్లోకి, దర్బార్లలోకి బలహీన వర్గాలకు ప్రవేశం ఉండేది కాదు. ఇప్పుడూ అదే మాదిరిగా బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులకు తాడేపల్లి ప్యాలెస్‌లోకి అడుగు పెట్టనీయకుండా అవమానాలకు గురి చేశారు. నిన్న గాక మొన్న బీసీ ఎమ్మెల్యే రాయదుర్గానికి చెందిన కాపు రామచంద్రను అవమానించారు. తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందే ఆయన శాపనార్థాలు పెట్టి పార్టీకి రాజీనామా చేశాడంటే మానసికంగా ఎంతటి క్షోభకు గురి చేశారో అర్థం చేసుకోవచ్చు.

## వైసీపీ నేతలే జగన్‌రెడ్డిని ఏమంటున్నారంటే..?



**జంగా కృష్ణమూర్తి:** జగన్ తనేదో అర్జునుడిలా, మేమంతా కౌరవుల్లా మాట్లాడుతున్నాడు. సొంత చెల్లికే గౌరవం ఇవ్వలేనివాడు, అందరు ఆడపిల్లలను ఎలా గౌరవిస్తాడు? జగన్ ఏలుబడిలో సామాజిక న్యాయం నేతి బీరలో నెయ్యి చందం. బీసీలకు న్యాయం చేసే పరిస్థితి వైసీపీలో లేదు.



**ఎంపీ సంజీవ్‌కుమార్:** వైసీపీలో బీసీలకు పెద్దపీట వేస్తున్నారనేది ఒట్టి మాటే. బీసీలను అణగదొక్కుతున్నారు. నియోజకవర్గంలో పదిశాతం కూడా అభివృద్ధి చేయలేకపోయాను. బీసీలను వంచించారు.



**పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి:** నన్ను నియోజకవర్గ ప్రజలు గుర్తించినా.. జగన్ మాత్రం ఎప్పుడూ గుర్తించలేదు. దురదృష్టవశాత్తు జగన్ నన్ను గుర్తించకపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలు మాత్రం నన్ను గుండెల్లో పెట్టుకున్నారు.



**సి. రామచంద్రయ్య:** జగన్ పాలనలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మంత్రులు మాట్లాడాల్సినచోట సలహాదారులు మాట్లాడుతున్నారు. ఇలాంటి పాలనలో భాగస్వామ్యం కాకూడదనే వైసీపీనుంచి టీడీపీలోకి..

బీసీ సంఘాలు బీసీ నాయకులు ఒక్కసారి ఆలోచించండి తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం.

# బీసీలపై పగబట్టిన జగన్



- మోసం తప్ప, ఐదేళ్లలో చేసిందేముంది?
- బీసీల వెన్ను విరిచిన దుర్మార్గుడు
- టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు మండిపాటు

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో బీసీల అభివృద్ధి గాలికొదిలేశారని టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి, అదే బీసీలపై పగబట్టాడని, నిలువునా మోసం చేశాడని దుయ్యబట్టారు. బీసీ అభివృద్ధికి చంద్రబాబు 34 సంక్షేమ పథకాలు అమలుచేస్తే, సహించలేకే అహంబావి జగన్‌రెడ్డి వాటిని రద్దు చేశాడన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడని, స్థానిక సంస్థలలో బీసీల కోసం చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, జగన్‌రెడ్డి 16,800 పోస్టులు కోత విధించి బీసీల వెన్ను విరిచాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇళ్లపట్టాల పేరుతో 8వేల ఎకరాల బీసీల భూముల్ని దోచుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ సామాజిక వర్గ అభివృద్ధికీ పైసా ఖర్చు చేయలేదని, గత ఐదేళ్లలో బీసీలపై అనేక దాడులు, హత్యలు జరిగాయని, వీటన్నింటికీ జగన్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారంటూ, బీసీలకు చంద్రబాబుకు మధ్య ఉన్న అనుబంధం విడదీయరానిదన్నారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా ఈనెల 5న తెదేపా డిక్లరేషన్ ప్రకటించనున్నదని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం బీసీ కులగణన, సామాజిక సాధికార బస్సుయాత్ర, సిద్ధమంటూ ప్రజలకు దగ్గరవ్వాలని చేస్తున్న ప్రయత్నాలు విఫలమేనని, ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించే రోజు దగ్గరలోనే ఉందని దువ్వారపు రామారావు జోస్యం చెప్పారు.

# ‘వికసిత్ భారత్’ దిశగా..

### కేంద్ర మంత్రిమండలి భేటీలో సమాలోచనలు



"వికసిత్ భారత్- 2047" సాధన దిశగా కేంద్ర మంత్రిమండలి ఆదివారం సమాలోచనలు సాగించింది. విజన్ డాక్యుమెంట్‌పై ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర మంత్రిమండలి లోతైన చర్చ జరిపినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధంలో భాగంగా పజల ఆదరణ చూరగొనేందుకు అన్ని విధాలా కృషి చేయాలని కేబినెట్ సహచరులకు నరేంద్ర మోదీ సూచించారు. ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర మంత్రిమండలి ఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా "వికసిత్ భారత్- 2047' విజన్ డాక్యుమెంట్ తోపాటు రాబోయే ఐదేళ్ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికపై మేథోమథనం సాగించినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకోవాల్సిన తక్షణ చర్యల కోసం 100 రోజుల అజెండాపైనా చర్చించినట్లు తెలిపాయి. "వికసిత్ భారత్ రోడ్ మ్యాప్ రూపకల్పనకు కేంద్రం రెండేళ్లకు పైగా కసరత్తు చేసింది. అన్ని మంత్రిత్వశాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, పౌర సమాజం, శాస్త్రసాంకేతిక సంస్థలు, యువతతో విస్తృత సంప్రదింపులు జరిపింది. మొత్తం ప్రభుత్వం ఈ ప్రక్రియలో నిమగ్నమైంది" అని ప్రభుత్వవర్గాలు తెలిపాయి. భవిష్యత్ సాంకేతికతల కోసం బడ్జెట్లో ఒక లక్ష కోట్లు కేటాయించడం, ఆవిష్కరణలో భారతదేశం ముందుంటుందనే ఆలోచనలు కూడా ఇందులో ప్రధానమని అధికార్లు చెబుతున్నారు. దీనికోసం 2,700కు పైగా సమావేశాలు, కార్యశాలలు, సెమినార్‌లు నిర్వహించామని.. యువతనుంచి 20 లక్షలకుపైగా సూచనలు స్వీకరించామని అధికారి ఒకరు వెల్లడించారు.

**'వికసిత్ భారత్'లో ఏముంది..?**

'వికసిత్ భారత్-2047' రోడ్ మ్యాప్‌లో జాతీయ విధానాలు, ఆకాంక్షలు, లక్ష్యాలు, ఈ దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ గురించి సమగ్రంగా పొందుపర్చారు. ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమం, సులభతర వ్యాపారం, జీవనం వంటివాటిలో భారత్ తన లక్ష్యాలను నిర్దేశించుకుంది. సమావేశంలో వివిధ మంత్రిత్వ శాఖలూ తమ ఆలోచనలను పంచుకున్నట్లు సమాచారం. త్వరలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో మోదీ సర్కారుకు ఇది తుది మంత్రిమండలి భేటీగా భావిస్తున్నారు. ఈ భేటీలో గంటపాటు నరేంద్రమోదీ సుదీర్ఘంగా మాట్లాడినట్టు సమాచారం.

చైతన్యరథం

# కిలారి.. భలే కిలాడి!



- పొన్నూరు ఎమ్మెల్యే అక్రమాల బాగోతం
- అయిదేళ్లలో రూ.3 వేల కోట్లకు పడగ
- అవినీతిలో రిచెస్ట్ ఎమ్మెల్యేగా రికార్డు
- భూదందా, మైనింగ్ మాఫియా మామూలే
- వంద కోట్ల డ్వాక్రా రుణాలు హాంఫట్
- గుడినీ, లింగాన్నీ మింగేసిన వైనం
- కిలాడి దెబ్బకు వట్టిపోయిన పొన్నూరు

స్వర్ణపురిగా గుంటూరు జిల్లాలో ప్రసిద్ధిగాంచిన సెగ్మెంట్ పొన్నూరు. 2019లో కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుంచీ స్వర్ణపురి ప్రతిష్ట మసకబారడం మొదలైంది. బీకామ్ పూర్తికాకుండానే చదువు ఆపేసి.. వ్యాపారంలోకి దిగినా.. బుర్ర తక్కువ పనులతో చేతులు కాల్చుకున్నాడు కిలారి. 2019లో ఎమ్మెల్యే అయిన తర్వాతే సీన్ మారింది. సెగ్మెంట్‌కు కళతప్పడం మొదలైతే.. కిలారిలో కాసుల కళ మొదలైంది. ఐదేళ్ల అధికారంతో–సెగ్మెంట్‌ను ఇనుప చీపుళ్లతో తుడిచేశాడు. నియోజకవర్గ రక్తమాంసాలు పీల్చేశాడు. ఆయన అవినీతి కష్టం విలువ–జస్ట్ రూ.3వేల కోట్లు. జగన్ పదేపదే చెప్పుకునే అక్కచెల్లెమ్మల ఆస్తి - డ్వాక్రా రుణాలు 100కోట్లు హాంఫట్ చేశారంటే.. కిలారి కిలాడీతనాన్ని అంచనా వేసుకోవచ్చు. అవినీతి సొమ్ము కూడబెట్టిన -రిచెస్ట్ ఎమ్మెల్యే రికార్డు ఇప్పుడు కిలారి తలపైనే ఉంది. పొన్నూరు అవినీతి చక్రవర్తిగా నిలిచిన ఎమ్మెల్యే కిలారి చేయని అరాచకమంటూ లేదు. జె-ట్యాక్స్ చెల్లించకుంటే సినిమాహాల్‌లో షోలు ఆపేయడం, ప్రైవేటు ఆసుపత్రులకు కరెంటు నిలిపేయడం, అపార్ట్‌మెంట్లపై దాడులు చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. ప్రభుత్వ భూములు, స్మశానాలను, రోడ్డు పక్కన డ్రైనేజీ భూములను, చిన్నపాటి కొండలను కూడా వదలకుండా పెద్దఎత్తున భూములు అన్యాక్రాంతానికి పాల్పడ్డారు. ఇతని ధనదాహానికి ప్రభుత్వ భూములేకాదు పేద రైతు భూములూ బలయ్యాయి.

ఇంతజరిగీ- పొన్నూరు మొత్తాన్ని భూతద్దంపెట్టి వెతికినా అభివృద్ధి అనవాలే కనిపించదు. చెరువులు, మట్టికొండలు, ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి, రాళ్లనుతవ్వి తరలిస్తూ వందల కోట్ల రూపాయలు కిలాడి వెనకేసుకున్నాడు. బోగస్ పేర్లతో డ్వాక్రా రుణాలు, దేవాలయ భూములు అన్యాక్రాంతం చేయడం, పొన్నూరు మున్సిపాలిటీని అవినీతి కేంద్రంగా మార్చడం, కంకర, క్రషింగ్ యూనిట్ల నుంచి డబ్బులు వసూలు చేయడం, బార్‌కు రూ.20 లక్షల చొప్పున ఏడాదికి కమిషన్ విధించడం వంటి నేరాలు, ఘోరాలు కిలారి ఖాతాలో లెక్కలేనన్ని.

## మైనింగ్ మాఫియా

పొన్నూరు పట్టణ సమీప గ్రామాల్లో 700కు పైగా ఎకరాల్లో అక్రమ మైనింగ్ చేపట్టి.. అయిదేళ్లలో రూ.2,100 కోట్ల అవినీతికి పాల్పడ్డాడు కిలారి. గ్రావెల్ లారీల నుంచి నెలకు రూ.25 లక్షల చొప్పున కోట్లు వెనకేసుకున్నాడు. కాలువలు, చెరువులను తవ్వి తీసిన మట్టితో వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు గడించాడు. ఎర్రమట్టిని ఆదాయ వనరుగా మార్చుకుని నియోజకవర్గంలో ఎక్కడా ఎవరు వెంచర్లు వేసినా... అవసరమున్నా లేకున్నా కిలాడి రోశయ్య నుంచి మట్టి కొనాల్సిందే. లేకుంటే గ్యాంగ్ దిగుతారు. పనులు అడ్డుకుంటారు. ఇలా ఎర్రమట్టి, రాళ్ల తవ్వకాల నుంచి సంపాదించిన రూ.2 వేల కోట్లతో హైదరాబాద్, బెంగుళూరు, విశాఖలో 700 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు ఈ కిలాడీ.



## బోగస్ డ్వాక్రా రుణాలు

చీమల పుట్టలో పాములు చేరిన చందాన డ్వాక్రా సంఘాలు తీసుకునే గ్రూపురుణాల్లో కూడా పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. బోగస్ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటుచేసి అయిదేళ్లలో రూ.100 కోట్ల రుణాలను దిగమింగిన ఘనుడు కిలారి. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు సాక్ష్యాధారాలతో సహా బట్టబయలు చేసినా -తప్పించుకున్న టక్కరి కిలారి. డ్వాక్రా రుణాలే కాదు రైతుల పేరిట కూడా బినామీ రుణాలు రూ.150 కోట్ల మేర తీసుకున్నారు. మెప్మా, సీయంయం సంతకం ఫోర్జరీతో కోట్ల రూపాయల దోపిడీ బట్టబయలైంది.

## భూములు మింగిన అనకొండ

పొన్నూరు నియోజకవర్గాన్ని కబ్జాకోరులకు అడ్డాగా మార్చాడు కిలారి. భూముల రికార్డులను ట్యాంపరింగ్ చేస్తూ ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను, బీ పట్టా భూములను పెద్దఎత్తున ఆక్రమించుకోవడం జరిగింది. చేతికి మట్టండకుండా సాగించిన అవినీతి చరిత్రలో మచ్చుకు నాలుగైదు అంశాలను తీసుకుంటే–100 ఎకరాల అక్రమ లే అవుట్‌లకు అనుమతులిచ్చి రూ.25 కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారు. అనుమర్లపూడిలో నిరుపేదలకు కేటాయించిన 35ఎకరాల అసైన్డ్ భూమిని కబ్జాచేసి తన అనుచరుల పేరు మీద పట్టాలు పుట్టించాడు. ఈ భూమి విలువ రూ.80 కోట్ల పైమాటే. ఎన్జీవో కాలనీలో ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం యజమానుల నుంచి రూ.4 కోట్ల వరకు వసూలు చేశారు. సుద్ధపల్లిలో 20 ఎకరాల భూములను ఆక్రమించారు. పెదకాకానిలో 8 ఎకరాల భూమిని దిగమింగారు. దీని విలువ రూ.10 కోట్లు ఉంటుందని అంచనా.

## మున్సిపాలిటీలో కిలారి కంపు

అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌లో ముందుండే పొన్నూరు మున్సిపాలిటీని అవినీతికి కేంద్రంగా మార్చాడు కిలారి. మున్సిపాలిటీలో ఏ కార్యక్రమం జరగాలన్నా రోశయ్యకు ట్యాక్స్ చెల్లిస్తేనే అనుమతి. లేకుంటే ఫైలు పక్కన పెట్టడమే. టెండర్లను ఎక్కువ రేట్లకు వెయ్యడం, బిల్లుల చెల్లింపులో 30శాతం కమిషన్ తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడడంతో కాంట్రాక్టర్లు కూడా పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. జీహుజూర్ అంటేనే ఇక్కడ పనిచేసుకునే పరిస్థితి. లేదంటే పనులు అర్ధాంతరంగా వదిలేయాల్సిందే.

## పంట కొనుగోళ్లలో అక్రమాలు

రేయింబవళ్లు శ్రమించి రైతు పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేకుండా చేసి కోట్ల రూపాయలు వెనకేసిన నీచ చరిత్ర కిలారి రోశయ్యది. జొన్న, మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రూ.26.5 కోట్లు వసూలు చేశారు.మిల్లర్లు కిలాడి దెబ్బకు ధాన్యం కూడా కొనుగోలు చేయకుండా మిల్లులు మూతేసుకున్న సందర్భాలున్నాయి. మండలానికి ఇద్దరు చొప్పున ఏజెంట్లను నియమించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికలు వేసి మరీ దోపిడీకి పాల్పడ్డాడు.

## దేవుడినీ వదల్లేదు

దేవాలయాల భూములనూ వదలకుండా దోపిడీకి పాల్పడ్డారు. భూములే కాదు మరో అడుగు ముందుకేసి కుంభాభిషేకాల పేరుతో చందాలు వసూలు చేసి పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శించారు. పెదకాకాని శివాలయం ఛైర్మన్ నియామకంలో కూడా రూ.20 లక్షలు చొప్పున ఏడాదికి ఇవ్వాలని షరతు పెట్టి నియమించినట్లు సమాచారం. పెదకాకాని, పొన్నూరు దేవాలయాల్లో పోస్టింగ్‌లకు కూడా డబ్బులు వసూలు చేశారు.

## ఇళ్ల స్థలాల వెనుక చేతివాటం

నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసమంటూ జరిగిన భూసేకరణలో చేతివాటంప్రదర్శించి అక్షరాలా రూ.30 కోట్లు కిలాడి వెనకేశారని ఆపార్టీ నాయకులే బహిరంగంగా మీడియా ముందుకొచ్చి చెప్పారు. ఎందుకూ పనికిరాని ఇళ్ల స్థలాలను కొనుగోలు చేయించి క్విడ్ ప్రోకో ద్వారా కోట్ల రూపాయలు సంపాదించారు.మరో వైపు జగనన్న కాలనీలు చదును, మెరక పేరుతో మరో రూ.10కోట్లు మింగారు. నియోజకవర్గంలో సినిమా థియేటర్లను, ఆసుపత్రులను కూడా వదలకుండా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆసుపత్రుల అనుమతుల కోసం, నిర్వహణ కోసం ఒక్కొక్క యజమాని నుంచి రూ.10లక్షల నుంచి రూ.25లక్షల వరకు వసూలు చేశారు. ఈ అయిదేళ్లలో కిలారి వీటి ద్వారా సంపాదించింది రూ.3కోట్ల పైమాటే.

## బినామీల బాగోతం

అవినీతిలో అందరికంటే ముందంజలో ఉన్న కిలారి ఏ అవినీతి బాగోతం చేసినా తన చేతికి మట్టి అంటకుండా అన్నింటిలోను బినామీలను ముందుపెట్టి తెరవెనుక బాగోతం నడుపుతుంటాడు. బోగస్ గొర్రెల ఫారంపెట్టి గొర్రెల యూనిట్‌ల పేరుతో నకిలీ రుణాలు, బోగస్ డ్వాక్రా గ్రూపులు, రైతు గ్రూపుల పేరిట బోగస్ రుణాలు ఇలా అన్నీ కిలారి మైండ్ నుంచి పుట్టినవే. ఎర్రమట్టికి సంబంధించిన ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టులు, అనుమతులు అన్నీ బినామీల మీదే నడిపిస్తుంటారు.

## లిక్కర్ మాఫియా

నియోజకవర్గంలో ఒకప్పుడు బెల్ట్ షాపులు అనేవి కనిపించేవి కావు. కిలారి రంగ ప్రవేశం చేయడంతో గ్రామానికి 2నుంచి 10 వరకు అనధికారికంగా మద్యం దుకాణాలు ఏర్పాటుచేసి వాటినుంచి ఐదేళ్లలో సంపాదించిన కమిషన్ అచ్చంగా రూ.5 కోట్లు. బార్‌లు నిర్వహించాలంటే ఏడాదికి రూ.20 లక్షల చొప్పున కిలారికి ట్యాక్స్ చెల్లించాల్సిందే. ఇవి కాకుండా వైసీపీ కార్యక్రమాల కోసం మద్యం సరఫరా చేయాల్సిన బాధ్యత కూడా బార్‌లమీదే పెడుతుండటం ఈయన స్పెషాలిటీ.

## కిలారి బాగోతాలు

నియోజకవర్గంలో కిలాడి ఓ డాన్. ఇతని అరాచకాలకు అంతు లేదు. జె-ట్యాక్స్ చెల్లించకుంటే పోలీసులను పంపించి బెంబేలెత్తిస్తారు. ప్రతి పనికీ ఒక రేటు పెట్టి పెద్దఎత్తున జె-ట్యాక్స్ వసూలు చేస్తున్నారు.

## అనుచరులదీ అదే పంథా

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఒకవైపు కిలారి అనుచరులు, మరోవైపు కుటుంబసభ్యుల అరాచకం రాజ్యమేలుతోంది. ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తే వారి ఇల్లు కూలగొట్టడం, దుకాణాలు తగులబెట్టడం, స్టేషన్‌కెళ్లి న్యాయం చేయమని కోరితే బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం వంటివి పొన్నూరు సెగ్మెంట్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్నాయి. ఈ అయిదేళ్లలో సుమారు 300 మంది మీద అక్రమ కేసులు పెట్టించి అడ్డగోలు అరాచకత్వానికి తెరలేపారు. ఈ అరాచకాలకు కిలారి రోశయ్య మేనల్లుడు రాజేష్, ప్రధాన అనుచరులు సుబ్బారావులు నడుపుతున్నారు. సహజ సంపదను అడ్డగోలుగా దోచేయడం, భూముల ఆక్రమణ, ఆస్తుల కబ్జాలు వంటి వాటికి కిలాడి ప్లాన్ రూపొందిస్తే క్షేత్రస్థాయిలో అమలు చేసేది వీళ్లే. మద్యం వ్యాపారం మూడు సీసాలు, ఆరు గ్లాసులుగా నడుస్తోందంటే దాన్ని నడిపించే కిలాడీ ఎంతటి ఘనుడో అర్థం చేసుకోవచ్చు.

## టూకీగా..

### భారతీరెడ్డి అధికార దుర్వినియోగం

**- ఆనం వెంకటరమణారెడ్డి**

నెల్లూరు, చైతన్యరథం: రైతుల భూములు తీసుకొని పనులు మొదలు పెట్టనందుకు వెంటనే సరస్వతి ఫ్యాక్టరీ భూములను రద్దు చేయాలని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. రైతులను బెదిరించినవారిలో మొదటి ముద్దాయి భారతీయరెడ్డినే అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడినందున భారతిరెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. సరస్వతీ పవర్ కంపెనీ అనేది ఎక్కడ కనిపించదని, కార్యాలయం కనిపించని కంపెనీ షేర్లు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఎలాంటి ఉత్పత్తి లేని కంపెనీ షేర్లు వేలల్లో ఎందుకు పెరుగుతోందన్నారు. బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుదంలో జగన్ ఆరితేరిపోయారన్నారు. పవర్ ప్రొడక్ట్ కంపెనీకి లైమ్ స్టోన్‌తో ఏం పని అని అడిగారు. హెక్టార్‌కు ఏడాదికి రూ.200 చొప్పున లైమ్ స్టోన్ భూములు లీజుకు ఇవ్వారని, భూములు కోల్పోయిన రైతులు ఉపాధి, పరిహారం అడిగితే దాడులు చేశారని అన్నారు. జగన్‌పై అక్రమాస్తుల కేసులు ఎందుకు ఉన్నాయో.. ఇదే నిదర్శనమన్నారు.

### ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: తెలుగు యువత

విజయవాడ, చైతన్యరథం: ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని టీడీపీ విజయవాడ కార్యాలయంలో తెలుగు యువత నేతృత్వంలో దీక్ష చేపట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రవణ్ కిలారు అధ్వర్యంలో దీక్ష జరిగింది. తెలుగు యువత దీక్షకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మద్దతు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. కరోనా సమయంలో చెల్లించని బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 77ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

### కుప్పంలో టీడీపీ కార్యకర్తలకు వైసీపీ నేతల వేధింపులు

కుప్పం, చైతన్యరథం: కుప్పంలో టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేతల బెదిస్తున్నారు. శెట్టిపల్లి దళిత సర్పంచ్ భర్తను వైసీపీ నేతలు బెదరించారు. జగన్ పై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు అక్కసు వెళ్లగక్కారు. ఎల్లప్పను చంపేస్తా అంటూ వైసీపీ కార్యకర్త నవీన్ వీడియో విడుదల చేశారు. దీనిపై టీడీపీ దళిత నేత ఎల్లప్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. నవీన్ వల్ల తనకు ప్రాణహాని ఉందని ఎల్లప్ప ఆందోళన వ్యక్తం చేశారు.

### శృంగవరపుకోటలో వైసీపీకి పెద్ద షాక్

విజయనగరం, చైతన్యరథం: శృంగవరపుకోటలో వైసీపీకి బిగ్ షాక్ తగలనుంది. వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి టీడీపీలో చేరనున్నారు. నేడు లోకేశ్ సమక్షంలో టీడీపీలోకి 15 మంది వైసీపీ సర్పంచులు, 17మంది ఎంపీటీసీలు, ఐదుగురు వైసీపీ కన్వీనర్లు సహా 150మంది చేరుతున్నారు. 10 కార్లు, ఓ బస్సులో వైసీపీ శ్రేణులు అమరావతికి బయల్దేరాయి.

### వ్యూహం సినిమా అట్టర్‌ఫ్లాప్: ఎంపీ రఘురామకృష్ణరాజు

వ్యూహం సినిమా కలెక్షన్లపై ఎంపీ రఘురామకృష్ణరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. తొలిరోజు కలెక్షన్లు చూస్తే సినిమా అట్టర్ ఫ్లాప్ అని అర్థమౌతుందన్నారు. రాయలసీమలోనూ సినిమాను ఎవరూ చూడటం లేదన్నారు. సీఎం సొంత నియోజకవర్గం పులి వెందులలో ఒక్క షో కూడా పడలేదన్నారు. రాయల సీమలో తొలి రోజు నెట్ కలెక్షన్లు రూ.2 లక్షలే వచ్చాయన్నారు. వాలంటీర్లు అందరూ చూసినా సినిమా కలెక్షన్లు బాగుండేవన్నారు. తెరపై జగన్‌ను చూసేందుకు ప్రజలు ఇష్టపడటంలేదని రఘురామ అన్నారు.

# రాబోయే ఎన్నికల తర్వాత వైసీపీ కనుమరుగు!

***జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధం - ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ***



సత్తెనపల్లి: రాబోయే ఎన్నికల తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కాబోతోంది, జగన్ కి కౌంట్ డౌన్ మొదలైంది, ఇక మిగిలింది 40రోజులు మాత్రమేనని మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం పలుదేవర్లపాడు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... నిరుద్యోగంతో యువత, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని జగన్మోహన్ రెడ్డి చెబుతుంటే... ఆయనను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నామని జనం చెబుతున్నారు...గడిచిన ఐదేళ్లలో జగన్ కనీసం ఒక అభివృద్ధి కార్యక్రమం చేయలేదు, చెప్పుకోదగ్గ ఒక ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి. దేశంలో ఎక్కడా లేనివిధంగా పన్నుల భారం మోపుతూ జగన్ ప్రజల రక్తాన్ని జలగలా పీల్చేస్తున్నాడు. త్వరలోనే ఈ సైకోని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైంది. తెలుగుదేశం-జనసేన కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కన్నా కోరారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి కన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ -6 పథకాలపై కరపత్రాలు పంచి, సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అత్తోట వెంకట కృష్ణారావు, కొత్త తోట ఈశ్వరరావు, పాతూరు అయోధ్య రామారావు, గరికపాటి వెంకటేశ్వర్లు, వస్తాల కోటేశ్వరరావు, కంభంపాటి రమేష్, షేక్ సైదులు, చిలక సాంబశివరావు, జనసేన నాయకులు సిరిగిరి శ్రీనివాసరావు, సిరిగిరి పవన్. వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం: వేమిరెడ్డి





నెల్లూరు రూరల్ చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయమని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సీనియర్ నాయకులు ఉమ్మడిశెట్టి కొండలరావు టీడీపీలో చేరిక సందర్భంగా బీ.వీ. నగర్‌లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గొన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్, బి.వి. నగర్‌లో వైసీపీ ముఖ్య నేత ఉమ్మడిశెట్టి కొండల రావు వారి మిత్రబృందంతో వేమిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని గెలిపించాలని కోరారు. కోటంరెడ్డి కష్టపడే వ్యక్తి అని, ఆయనను ప్రతి ఒక్కరూ గెలిపంచుకోవలసిన బాధ్యత ఉందన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే నెల్లూరు రూరల్‌ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ప్రజలకు అన్ని విధాలా మంచి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, తెలుదేశం పార్టీ ఎస్.సి. అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కంటే సాయిబాబా, జలదంకి సుధాకర్, సారంగం గున్నయ్య, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, చాట్ల నరసింహ రావు, వడ్లమూడి రమేష్ చౌదరి, యోగానందం, కోటిరెడ్డి, యానాది రెడ్డి, దిలీప్ రెడ్డి, సి.హెచ్. శాంతి, సి.హెచ్. శ్రీనివాసులు, జయచంద్ర, నరసింహ, ఈశ్వర్ రెడ్డి, మురళి, నాయుడు మనోజ్ కుమార్ రెడ్డి, రాఘవ, సురేంద్ర, నారాయణ, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను దోచుకునే నాయకులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి: వేగుళ్ల

**- వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రావణ కాష్టం**
**- సూపర్ సిక్స్ ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు**
**- చెల్లూరులో 4వ రోజు బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ**



రాయవరం చైతన్యరథం: వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మండుతూనే ఉందని, ఈ సైకో ప్రభుత్వంలో ప్రజలు నలిగిపోతున్నారని అన్నారు. ప్రజలను దోచుకునే నాయకులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాయవరం మండలం, చెల్లూరు గ్రామంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో ఆదివారం టిడిపి జనసేన శ్రేణులతో కలిసి క్లస్టర్ 6, 28 వార్డులో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి తిరిగి ఈ ఐదేళ్లలో వైసీపీ చేసిన తప్పిదాలను ప్రజలకు వివరించారు. టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు చేకూరే లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం తీరుతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేకపోయారన్నారు. అమ్మఒడి పేరిట తల్లులకు నరకం చూపారని, ప్రతి పథకానికి నిబంధనలు పేరిట తూట్లు పొడిచారని, పెట్టే ఉద్దేశం లేని నాయకునికి అధికారం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నిరంకుశ పాలనకు ఓటు అనే ఆయుధంతో చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ మోసపు మాటలు ప్రజలు ఇక నమ్మరు

***పాశం అధ్వర్యంలో వైసీపీ నుండి 130 కుటుంబాల చేరికలు***

గూడూరు రూరల్, అయ్యవారి పాలెం గ్రామం వైసీపీ నుండి మేనకూరు కృష్ణా రెడ్డి, బచ్చల రాజేష్ రెడ్డి, ఉచ్చురు మునికృష్ణ రెడ్డి అధ్వర్యంలో 130 కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాశం మాట్లాడుతూ.. జగన్ మోసపు మాటలు ప్రజలు ఇక నమ్మరని, ఓటమి భయంతో ఈ ప్రభుత్వం స్థానిక ఇన్‌ఛార్జ్‌లను, ఎమ్మెల్యేలను మార్చడమే పనిగా పెట్టుకుందని అన్నారు. ఇక ఏమిచేసిన ప్రజలు వారి మోసపు మాటలను నమ్మరని, రాష్ట్రమంతా ప్రజలు వారి పాలనకు స్వస్తి చెప్పి టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వానికి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నారని పాశం అన్నారు. టీడీపీ హయంలో పంచాయతీ నందు 2 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు.



# అభివృద్ధి ప్రదాత మళ్లీ రావాలని ఎదురు చూస్తున్న జనం

- వయసును సైతం పక్కనపెట్టి ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నారు
- పెనుకొండ సభకు కదిలి వచ్చి మీ మద్దతు తెలపండి
- రా కదలిరా సభ ఏర్పాట్లలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్రానికి అభివృద్ధి ప్రదాత అయిన చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ సమీపంలోని కియా కార్ల పరిశ్రమ వద్ద రా కదలిరా సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి ఉమ్మడి జిల్లాల టీడీపీ ఎన్నికల పరిశీలకులు కోవెలమూడి రవీంద్ర (నాని) పెనుకొండ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, పెనుకొండ టీడీపీ అభ్యర్థి సవితమ్మ , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రజలంతా ఈ వైసీపీ పాలన ఎప్పుడు పోతుందా అని ఎదురు చూస్తున్నారని ఈ ఐదేళ్ల పాలనలో ఒక అభివృద్ధి కూడా జరగలేదన్నారు. చంద్రబాబు అభివృద్ధి ఏంటి అన్నది ఒక కియా పరిశ్రమను చూపిస్తే చాలన్నారు. అందుకే కియా వద్దనే చంద్రబాబు చేసిన అభివృద్ధిని చెబుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏం చేస్తామన్నది వివరించేందుకు చంద్రబాబు వస్తున్నారన్నారు. రా కదలిరా అంటూ చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ పాలనలో అభివృద్ధి అన్నది మచ్చుకైనా కనిపించకుండా.. అన్ని ప్రాంతాల్లో భూమాఫియాలు పుట్టుకొచ్చాయన్నారు. అందుకే ఆ పార్టీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రేపు జరగబోయే చంద్రబాబు సభకు వచ్చే జనాన్ని చూస్తే మీకే అది అర్థమవుతుందని ఆమె స్పష్టం చేశారు.

## తోయక జగదీశ్వరి సమక్షంలో వైసీపీ నుండి 60 కుటుంబాలు టీడీపీలో చేరిక



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం రాయిగాఢజమ్ము పంచాయతీ పెంగవ, జమ్ము, గ్రామాల నుండి 60 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం, జనసేన కూటమిలో తోయక జగదీశ్వరి సమక్షంలో చేరారు. తెలుగుదేశం పార్టీ- జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన తోయక జగదీశ్వరి మాట్లాడుతూ.. మన గిరిజనులు అందరూ ఏకతాటిపైకి వచ్చి కురుపాం నియోజకవర్గంలో టీడీపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేష్ , మహిళా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప భారతమ్మ, గుమ్మలక్ష్మీపురం మండల కన్వీనర్ పాడి సుదర్శన రావు , ప్రధాన కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జ్ దాసు, యూనిట్ ఇంచార్జ్ అనిల్, సోమారావు, ఎక్స్ సర్పంచ్ కీలక జ్యోతి, ధర్మారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరంలో ప్రాంతాల వారీగా 'జయహో బీసీ' కార్యక్రమం




- పాల్గొన్న పూసపాటి అశోక్ గజపతి రాజు,పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ జనసేన విజయనగరం శాసనసభ ఉమ్మడి అభర్ధి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు విజయనగరం పట్టణంలో ప్రాంతాల వారీగా "జయహో బీసీ" కార్యక్రమం నిర్వహించుటలో భాగంగా 9వ, 10వ, 11వ మరియు 12వ డివిజన్ లకు సంబంధించి కాట వీధి దిప్పాడ అన్నపూర్ణమ్మ ఇంటి వద్ద "జయహో బీసీ" సమావేశం బీసీ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక వార్డులకు చెందిన బీసీ కులవృత్తుల వారు మరియు బీసీ వర్గాల ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైకాపా ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, వారిపై దాడులు వంటి విషయాలపై చర్చించి తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీలకు మద్దతుగా బీసీలందరూ నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుని గెలిపించాలని నాయకులందరూ కోరారు.

అనంతరం పూసపాటి అశోక్ గజపతి రాజు హయాంలో విజయనగరంలో చేసిన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మొదలగు వాటిని వివరిస్తూ రూపొందించిన వీడియోను సునీల గజపతి రాజు చేతుల మీదుగా, వారి కుటుంబ సభ్యులు మరియు పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో విడుదల చేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమం, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం లో దళితులకు జరిగిన అన్యాయం గురించి వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

- హాజరైన పలువురు టీడీపీ- జనసేన నాయకులు



దెందులూరు (చైతన్యరథం): శంఖారావం కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక కృషి చేయాలని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని రూపొందించారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన దెందులూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా పలువురు టీడీపీ- జనసేన నాయకులు మాట్లాడుతూ దెందులూరు నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎక్కడా రాజీ పడకుండా కృషి చేసిన నాయకుడు చింతమనేని అని, అలాంటి నాయకుడు మరొకరు లేరని, దెందులూరు నియోజకవర్గంలోని గ్రామగ్రామాలు చింతమనేని గెలుపు కోసం, ఎమ్మెల్యేగా ఆయన రాకకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఓటర్ల లిస్ట్ పరిశీలనపై బూత్ ఇంచార్జ్ లి, కన్వీనర్లు సహా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని అన్నారు.

చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం లాగానే, సూపర్ 6 పథకాలను, చంద్రన్న విజన్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకు వెళ్ళటానికి ఈ శంఖారావం కార్యక్రమం దోహద పడుతుందని, ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళటంలో ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవాలని చూసి ఎవరూ అపోహ పడి, అధైర్య పడొద్దని, తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాలకు రారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు అంటే చింతమనేని అని, చింతమనేని అంటే దెందులూరు అని, రాజకీయాల్లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తిని అని, నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలని చింతమనేని ప్రభాకర్ కోరారు.. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ, సీనియర్ నాయకులు ఉప్పల పాటి రామ్ ప్రసాద్, తాతా సత్యనారాయణ, పరసా వెంకట రావు, జనసేన రాష్ట్ర సెక్రటరీ ఘంటసాల వెంకట లక్ష్మి, పార్లమెంటరీ సెక్రటరీ మోరు శ్రావణి, సైదు సత్యనారాయణ, మండల పార్టీల అధ్యక్షులు వంబూరి నాగరాజు, బొప్పన సుధా, మాగంటి నారాయణ ప్రసాద్(మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, సహా సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ సెక్రటరీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సెక్రటరీ లు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం సాధ్యం!

- తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



మైలవరం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధితో పాటు, ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. ఆదివారం నాడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం పొందుగల మైలవరం పట్టణంలో సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్థానిక నేతలతో కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగం మరింత పెంచి పోషించిందని అన్నారు. యువత జీవితం బంగారు బాటలు వేయాలంటే రాబోయే ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలను నట్టేట ముంచాడని ఆరోపించారు. వైసీపీ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.టీడీపీ - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చేపట్టనున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైసీపీ వైఫల్యాలపై అవగాహన కలిగించి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి సహకరించాలని కోరారు.

# యువత పాలిట ఉరితాడు జగన్

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి జగన్ సిద్ధం
- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

**తిరుపతి (చైతన్యరథం) :** జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే ఇంట్లోని ఫ్యాన్లకు యువత ఉరివేసుకోవాల్సిందే ...రాష్ట్రంలో ఉద్యోగాలు, ఉపాధి లేక యువత వలస కూలీలుగా మారిపోయారని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ... కొంతమంది డ్రగ్స్ కు గంజాయికి బానిసలుగా మారిపోయారు, మరికొందరు యువకులు రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు, ఇంకొంతమంది యువకులు నిరాశ,నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకున్నారు. నేను సిద్ధం, మీరు సిద్ధమా అంటున్నారు.

అయన దేనికి సిద్ధమో ఎవరికీ అర్థం కావడంలేదు. మరో అవకాశమిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి జగన్ సిద్ధంగా ఉన్నాడు. ఇంకొక్కసారి అవకాశం ఇస్తే మన ఉరి తాడు మనమే వేసుకున్నట్లే. యువత ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం రోడ్డుమీదికి రావాలి.

**అప్పుల ఊబిలో రాష్ట్రం**

వైసిపి పాలనలో రాష్ట్రం 25యేళ్ళు వెనక్కి వెళ్ళిపోయింది గతంలో వచ్చిన పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి. రాష్ట్రం అప్పుల ఊబిలో నిండిపోయింది. రాష్ట్రం అభివృద్ధిపథంలో పయనించాలంటే చంద్రబాబు నాయుడు ఒక్కడే పరిష్కారం. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. సచివాలయాన్ని తాకట్టు పెట్టిన విషయం తెలియగానే ఆంధ్ర ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆస్తులు, భూములను తనఖా పెడుతున్నారు. విశాఖపట్నంలో సర్కారు ఆస్తులన్నీ తాకట్టులో ఉన్నాయి. జగన్ తెచ్చిన లక్షలకోట్ల అప్పులన్నీ ఏంచేశారు? ఆ డబ్బు జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ లో ఉందా లేక ఆయన సతీమణి భారతి అకౌంట్ లో ఉందా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రీ-సర్వే పేరుతో ప్రజల స్థలాలను కూడా తనఖా పెట్టేందుకు జగన్ సిద్ధమయ్యారు. జగన్ రెడ్డికి మరో అవకాశం ఇస్తే ప్రైవేటు ఆస్తులకు కూడా రక్షణ ఉండదని రవినాయుడు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు,యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధుబాబు, తోట వాసుదేవ్, తిరుపతి నియోజకవర్గ



అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్ , రఫీ ,రంజిత్ నాయుడు, శ్రీరాం బావి, దిలీప్ రాయల్, గోపి ,సంతోష్ రాయల్, లోకేష్ రాయల్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరికలు



- ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం

**పాణ్యం (చైతన్యరథం):** మండల కేంద్రానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు వ్యాపారవేత్త రామ్మోహన్ రెడ్డి, అతని అనుచరులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు,వీరిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాయారామి రెడ్డి,రమణ మూర్తి, ఎంపీటీసీ రంగ రమేష్,కుమార్ రెడ్డి, లయార్ బాబు,బాషా,ఇర్ఫాన్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గల్లవాండ్లపల్లెలో వైకాపా నాయకులు పుట్టా సమక్షంలో తెదేపాలో చేరిక



**మైదుకూరు (చైతన్యరథం) :** మండలం గళ్ళవాండ్లపల్లే గ్రామానికి చెందిన గంగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, రాజారెడ్డి, లక్కీ పాలబ్బి, లక్కి సుబ్బరాయుడు, తిరుపతయ్య, చంద్రబాబు, నాగరాజు తదితరులు మైదుకూరు టీడీపీ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. నన్ను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటానని అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేయాలని నేను రెండుసార్లు ఓడిపోయిన నాకు అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్త అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ముద్దం భీమయ్య, జనసేన ఇన్ ఛార్జ్ పందిటి మల్హోత్రా, రామచంద్ర నాయుడు, కొండా భాస్కర్ రెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి,నాగామోహన్, మధు, సుబ్బారెడ్డి, యన్.సబ్బరాయుడు, లక్ష్మీ నార్యానారెడ్డి, నారాయణ, తదితర తెదేపా నేతలు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు..



పీలేరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సర్వసభ్య సమావేశంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.

## డంపింగ్ యార్డ్ తరలిస్తాం!

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి హామీ
- నగర శివారులోని డంపింగ్ యార్డ్ పరిశీలన
- పరిసర ప్రాంత ప్రజల ఇబ్బందులు గుర్తించి వెంటనే తరలించాలని డిమాండ్
- 26 కోట్ల బయోమైనింగ్ అక్రమాలపై విచారణ జరిపిస్తామని వెల్లడి



**అనంతపురం (చైతన్యరథం):** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డ్ తరలిస్తామని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఇటీవల డంపింగ్ యార్డ్ వద్ద అగ్నిప్రమాదం చోటుచేసుకుని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఆదివారం డంపింగ్ యార్డ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కింద ఆనాటి టిడిపి, బిజెపి ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా ఒక నిర్ణయం తీసుకుని బయో మైనింగ్ ద్వారా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఏపీలో ఏర్పాటు చేశారన్నారు. సిఎల్ వెంకట్రావు అనే స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ , అనాటి కమిషనర్ మూర్తి హిందూ ఆర్టికల్ లో బయోమైనింగ్ పై ఒక ఆర్టికల్ వస్తే చెన్నై లాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యయనం చేసి బయో మైనింగ్ ద్వారా కంపోస్టు యాడ్ ని తరలించాలని నిర్ణయించారన్నారు. గత శాసనసభలో అనేకసార్లు డంపింగ్ యార్డ్ తరలించాలని కోరానన్నారు. వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రిని కోరడం జరిగిందని, అయితే ఎన్నికలు రావడం తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లో లేకపోవడంతో ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అనంత వెంకట్రా మిరెడ్డి ఎన్నికల ముందు మూడు నెలల్లో డంపింగ్ యార్డ్ తరలిస్తానని, ఆరు నెలల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తవుతున్న ఆయన ఇంతవరకు చేసింది ఏమీ లేదన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని, శ్వాసకోశ సంబంధ వ్యాధులతో సతమతమవు తున్నారని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి తరలించాలని పేర్కొన్నారు. 26 కోట్ల రూపాయలు ఒక కాంట్రాక్టర్ బయోమైనింగ్ చేశానని డబ్బులు డ్రా చేసుకు న్నారని, దీంట్లో పెద్ద కుంభకోణం బాగుందన్నారు. ఇటీవల డంపింగ్ యార్డు తగలపెట్టడంపై అనేక అనుమానాలు ఉన్నాయని, వీటిపై చర్యలు తీసుకుని ఎంక్వైరీ జరిపించాలన్నారు. 26 కోట్ల అవినీతిపై తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఎంక్వయిరీ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, సరిపూటి రమణ, నారాయణస్వామి యాద వ్, సుధాకర్ యాదవ్, అజీజ్, పూల బాషా, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పతనం ఆరంభమైంది: పులివర్తి నాని

- చిట్టత్తూరు కాళేపల్లిలో వైసీపీ సర్పంచ్ పార్టీలో చేరిక

**చంద్రగిరి (చైతన్యరథం) :** వైసీపీ పతనం మొదలైందని, వారం లో నోటిఫికేషన్ వస్తుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని హామీ ఇచ్చారు. రామ చంద్రాపురం మండలం, చిట్టత్తూరు కాళేపల్లి వైసీపీకి చెందిన సర్పంచ్ టి.వినీల చిరంజీవి రెడ్డి తన అనుచరులతో కలిసి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త చిరంజీవి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలు, గ్రామ సమస్యలు పట్టించుకోక పోవడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడామన్నారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న రాయల చెరువు సమస్య పరిష్కరించ లేదని వాపోయారు. చెరువు కలుషిత మై గ్రామస్తులు రోగాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎంపీపీ దగ్గర బంధువు చనిపోయిన పట్టించుకోలేదని ఆరోపించారు. చివరికి పట్టా భూముల్లో తుడా రోడ్లు వేశారని చర్యలు తీసుకోమన్నా స్పందించలేదని మండి పడ్డారు. మాట్లాడే స్వేచ్ఛ లేదు.. ప్రశ్నించే హక్కు లేదు.. నిలదీసే గొంతు లేకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్నా రని విమర్శించారు. బానిస సంకెళ్ల విముక్తి.. పులివర్తి నాని గెలుపు తోనే సాధ్యమని సర్పంచ్ భర్త చిరంజీవి స్పష్టం చేశారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ



విధానాలు నచ్చి పార్టీలో వస్తున్న సర్పంచ్ చిరంజీవికి ఆయన వర్గీయులకు స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో రాయలచెరువు ను అభివృద్ధి చేస్తానని చెప్పాను. ఓడి పోయి చేయలేక పోయాను. రాయలచెరువు ను ప్రాజెక్టు గా తీర్చిదిద్దుతాను. ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తా.. అనుపల్లిలో 150 ఎకరాలు తీసుకుని కెమికల్ ఫ్యాక్టరీ పెట్టాలని చూస్తున్నారు. వైజాగ్ లోని కెమికల్ ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించి ఏవిధంగా నష్టం సంభవించిందో అలా జరగవచ్చున్నారు. అలాగే తవకోనతో పాటు రాయల చెరువును పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని అన్నారు. రామ చంద్రాపురంను అభివృద్ధి పరిచే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే తిరుపతి నుంచి అర్బీ పురంకు 150 అడుగుల రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళుతానన్నారు.

# సమస్యలు తెలుసుకుంటూ..
# భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ...

- 31వ వార్డులో బాబుషూరిటీ కరపత్రాల పంపిణీ
- రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యం: ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు (చైతన్యరథం):** పట్టణంలో నిరంతరంగా కొనసాగిస్తున్న బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఏ ఇంటికి వెళ్లినా, ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ మద్దతు తెలియజేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. 31వ వార్డు కోవూరు రోడ్‌లోని సాయినగర్‌లో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఏవిధంగా ఉందో అందరికీ తెలుసునని, యువతకు ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు రావు, ఆదాయం సృష్టించడం చేతగాక, అప్పులు తెచ్చి ప్రజలపై పన్నుల భారం మోపారని ఇంటూరి ఎద్దేవా చేశారు. ఈ దుర్మార్గుడిని సాగనంపితేగాని రాష్ట్రం బాగుపడదని, రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

*కందుకూరులో ఏమైనా అభివృద్ధి కనిపించిందా?*

ఏడాదిన్నర క్రితం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆ నిధులు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారు. దాదాపు 75 కోట్లకు జగన్ హామీలు ఇచ్చి, కందుకూరు జనాన్ని మోసం చేశారు. అలాంటప్పుడు వైసీపీకి మరోసారి ఎందుకు ఓటు వేయాలో ప్రజలే



ఆలోచించాలన్నారు. రాష్ట్రంలోనైనా, నియోజకవర్గంలోనైనా తిరిగి అభివృద్ధి పరుగులు పెట్టాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బిడ్డల భవిష్యత్తుల దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కందుకూరు నియోజకవర్గంలో నిజమైన అభివృద్ధి, సంక్షేమం అంటే ఎలా ఉంటుందో చేతల్లో చూపిస్తానని, నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, చుంచు వేణు, గుమ్మళ్ల మాల్యాద్రి, జమ్మూ వెంకట చైతన్య, నాటకం శంకర్, శేఖర్ లింగాబత్తిన మాల్యాద్రి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది ఆర్య వైశ్యులే: కేశినేని శివనాథ్

- ఆత్మీయ సమావేశానికి భారీగా తరలివచ్చిన ఆర్యవైశ్యులు
- నాగలి పెట్టి వ్యవసాయం చేసింది ఆర్యవైశ్యులే
- గల్లా పెట్టి గలగల ఆడాలంటే చంద్రబాబు రావాలి
- నేనున్నానంటూ భరోసా ఇచ్చిన కేశినేని శివనాథ్



**తిరువూరు (చైతన్యరథం) :** సూర్యుడు రాక ముందే లేచి... అర్ధరాత్రి వరకు వ్యాపారాలు చేస్తూ... మీరు కట్టే పన్నులతోనే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు నడుస్తుంది. అలాంటి మీకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వ్యాపారాలు చేసుకోవడానికి భయపడే పరిస్థితికి తీసుకొచ్చింది. కంభంపాడులో ఆర్యవైశ్యులపై జరిగిన లాంటి మరొకసారి జరిగితే సహించేది లేదని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రుక్మిణి కృష్ణ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తిరువూరు నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తిరువూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వ్యాపారాలు చేసుకోవ దానికి జే టాక్స్ చెల్లించలేక వ్యాపారాలు మూసుకునే పరిస్థితికి వచ్చామని నియోజకవర్గ ఆర్యవైశ్యులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో వారి బాధలు, కష్టాలు, వారిపై జరుగుతున్న దౌర్జన్యాలు, దోపిడీలు, అవమానాలు చెప్పుకొని వాపోయారు. సమాజంలో నాణానికి ఒక వైపు ఉన్న ఆర్యవైశ్యులు మాత్రమే తెలుసు... కానీ ఈ ప్రభుత్వ పథకాలు అందక... సాయం అడగటానికి ఆత్మ గౌరవం అడ్డొచ్చి జీవనం సాగించలేకపోతున్న పేద ఆర్యవైశ్యులు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ తిరువూరు నియోజకవర్గ టీడీపీ-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొలిక పూడి శ్రీనివాసరావుతో కలిసి హాజరయ్యారు.

ఈ సమావేశంలో శివనాథ్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర సాధనలో ఎనలేని కృషి గాంధీజీ చేశారు., ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేశారు. ఎంతోమంది మహనీయులు ఆర్యవైశ్యులుగా జన్మించి దేశానికి ఎనలేని కృషి చేశారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్ ను ఇలాంటి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచి అడుగుతున్నాను..ముందుగా ఓ నలభై మందితో ఏర్పాటు చేయించాడు. ఈ నియోజకవర్గంలోని మీ అందరితో మాట్లాడాలని చెప్పాను.. ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో హాజరైన మిమ్మల్ని చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మీకు అండగా, మీకు తోడుగా, మీ ముందు నిలబడి అన్యాయాన్ని ప్రశ్నించేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు కొలికపూడి శ్రీనివాసరావుని టీడీపీ- జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరువూరుకి పట్టుబట్టి తీసుకొచ్చాను. అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులుగా కొలికిపూడి నిర్విరామంగా నాలుగేళ్ళ పోరాటం చేశాడు. ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు అభివృద్ధిలో చాలా వెనుకబడింది. నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా కొలిక పూడికి ఉంది. ఈ నియోజక వర్గంలో 11 గంటలకు లేచి నాయకుడిలా కొలికపూడి అవినీతి చేయడు. అవినీతిపై పోరాటం చేస్తాడు. విజయవాడకు చెందిన ఇంకో నాయకుడు కలవడానికి వెళ్తే ఎందుకు వచ్చావ్ అని అడుగుతాడు. నేను అలా కాదుమీరు నా దగ్గరికి రానవసరం లేదు.నేనే మీ దగ్గరికి వస్తాను. ఆర్యవైశ్యులు నియోజకవర్గంలో కర్మల భవన్ కావాలని అడిగారు. రాబోయే ప్రజా ప్రభుత్వంలో చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు ఏర్పాటు చేయిస్తానని.. అవసరమైతే నా సొంత ఖర్చు లతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

నా రాజకీయ జీవితం నెమలి గ్రామం నుంచి ప్రారంభమైంది.. అక్కడ దేవస్థానం అభివృద్ధి చేయడమే కాకుండా... ఆ ట్రస్ట్ బోర్డులో ఆర్యవైశ్యులు ఉండేలా చూస్తాను. అలాగే నియోజకవర్గ మండలాల్లో టీడీపీ నాయకులందరూ కష్టపడి పని చేయాలి. పనిచేసే వారందరికీ పార్టీలో, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం తప్పక ఉంటుంది. ఆర్యవైశ్యులు ఇతరులను ప్రభావితం చేయగల వ్యక్తులు.. కొలికి పూడిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, జగ్గయ్యపేట టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా , టి.డి. పి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండి రాకేష్, వక్కలగడ్డ భాస్కర రావు, కాజా రవి కుమార్ , సురేంద్ర , ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ వలసలు

- కండువా కప్పి ఆహ్వానించిన సత్యానందరావు

**కొత్తపేట (చైతన్యరథం):** రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సుమారు 50 మంది వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన అందరికీ సాధరంగా స్వాగతం పలుకుతున్నానని, ప్రతి ఒక్కరూ తన విజయం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గార్లు కలసి ఉమ్మడిగా పయనించి, ఈ రాక్షస వైసీపీ పాలన అంతమొందించడానికి చేసే యుద్ధంలో మనం కూడా మనవంతు సహకారం అందించాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రావులపాలెం మండల మరియు ఈతకోట గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## కన్నా సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి



సత్తెనపల్లి (చైతన్యరథం) : పట్టణంలో 29వ వార్డుకు చెందిన షేక్ బాజీ ఆధ్వర్యం లో వైసిపికి చెందిన 50 మైనారిటీ కుటుంబాలు ఆదివారం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ సమ క్షంలో టీడీపీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి కన్నా పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ప్రభుత్వంలో మైనారిటీలకు సముచితమైన స్థానం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కన్నాను మైనారిటీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి కన్నా హాజరయ్యారు.



*బాలయోగికి నివాళులర్పించిన మాజీమంత్రి కన్నా*

లోక్ సభ మాజీ స్పీకర్ దివంగత జిఎంసి బాలయోగి వర్ధంతిని సత్తెనపల్లి పట్టణం రఘురాం నగర్ ప్రజావేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ దివంగత బాలయోగి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్నా మాట్లాడుతూ.. దళిత బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, తొలి దళిత స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి రాష్ట్రాభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, పట్టణ నాయకులు, దళిత, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి సమక్షంలో పార్టీలోకి భారీగా యువత



**నెల్లూరు రూరల్ (చైతన్యరథం):** నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, చింతారెడ్డిపాలెం కు చెందిన వాదనాల రాజేష్ వారి మిత్రబృందం నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. యువకులు సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకి, నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో అండగా ఉంటానని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలే బుద్ధి చెప్పాలని కోటంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు అబ్రహం, ఏసయ్య, మలాకి, తనూజ, అనిల్, అంథోని, రవి తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని 5,6వ డివిజన్ లోని గోపాల్ నగర్ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు ఎండేటి వెంకట సుబ్బారావు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. వారితో పాటు సుమారుగా 25 మందికి జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు.

# నదీగర్భంలో మెట్రో..

### కోల్‌కతాలోని హుగ్లీ అడుగున నిర్మాణం - 6న ప్రారంభించనున్న మోదీ





కోల్‌కతా: లోతైన నదిగా పేరు తెచ్చుకున్న కోల్‌కతాలోని హుగ్లీ నదీగర్భంలో దేశంలోనే తొలిసారి మెట్రోమార్గం ఏర్పాటు చేశారు. ఈ నిర్మాణాన్ని 6న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. నదీమట్టానికి 32 అడుగులు లోతున, 520 మీటర్ల పొడవునా నిర్మాణం జరిగింది. హుగ్లీ తూర్పు, పశ్చిమ తీరాల్లో మహాకరణ్, హావ్‌డా రైల్వే స్టేషన్లు నిర్మించారు. ఈ రెండు స్టేషన్లను మెట్రో మార్గం అనుసంధానిస్తుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మెట్రో మార్గం అందుబాటులోకి వస్తే కోల్‌కతాలో టేగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నది అవతలి తీరంలోని హాడ్వా వరకు సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే ప్రయాణ దూరం కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం కోల్‌కతాలోని గ్రీన్‌లైన్ తూర్పు కోల్‌కతాలోని సెక్టార్ వీ నుంచి ఫూల్‌బగాన్ వరకు 6.97 కిలోమీటర్ల దూరం పరుచుకొని ఉంది.

మెట్రోమార్గం అందుబాటులోకి వస్తే, సెక్టార్ వీ నుంచి హౌరా వరకు అది విస్తరించి.. 27 నిమిషాల్లోనే దూరాన్ని అధిగమించే వీలు కలుగుతుందని మంత్రి తెలిపారు. కాగా, దాదాపు వెయ్యి అమృత్ భారత్ రైళ్లను రానున్న సంవత్సరాల్లో తయారుచేయనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణించేలా వాటిని సిద్ధంచేస్తున్నాట్టు మంత్రి చెప్పారు.

### సంపన్నులను దృష్టిలో ఉంచుకొనే..

# 'రైల్వే' విధానాలు: రాహుల్ ఆరోపణ





సాధారణ ప్రయాణీకులకు రైల్వేలను దూరం చేస్తున్నారని కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ ఆరోపించారు. వివిధ ఛార్జీల పేరుతో టికెట్ల ధరలను పెంచడమే కాకుండా.. ఏసీ బోగీలను గణనీయంగా పెంచడమే ఇందుకు సంకేతమని అన్నారు. సంపన్నులను దృష్టిలో ఉంచుకొని భారతీయ రైల్వేలో విధానాలను కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తోందని ఆరోపించారు. భారతీయ రైల్వే విధానాలను వ్యతిరేకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ మండిపడ్డారు. 'డైనమిక్ ఛార్జీల పేరుతో దోచుకోవడం, పెరుగుతోన్న క్యాన్సలేషన్ రుసుం, ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరలపెంపు, ఇతర పేర్లతో టికెట్లపై ఏటా 10శాతం పెంచుతున్నారు. పేదలు అడుగు పెట్టలేని ఉన్నతవర్గం రైలును చూపించి ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. వయోవృద్ధులకు ఇచ్చే మినహాయింపులను వెనక్కి తీసుకోవడం ద్వారా గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం రూ.3700 కోట్ల ఆదాయం పొందింది. కార్మికులు, రైతులే కాకుండా విద్యార్థులు ప్రయాణించే జనరల్ బోగీలను తగ్గిస్తూ ఏసీ కోచ్‌లను గణనీయంగా పెంచుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రయాణికులకు రైల్వేల్లో ప్రాధాన్యత లేకుండా పోయింది' అని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇటువంటి దోపిడీలను దాచేందుకే రైల్వే ప్రత్యేక బడ్జెట్‌కు ముగింపు పలికారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం సంపన్నులను దృష్టిలో ఉంచుకొనే రైల్వే విధానాలను రూపొందిస్తున్నారని, ఇలా చేయడం రైల్వేపై ఆధారపడే కోట్ల మంది ప్రజలను మోసగించడమేనని రాహుల్ దుయ్యబట్టారు.

# రెండోసారి పాక్ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్

### పార్లమెంట్‌లో ఓటింగ్ ద్వారా ఎన్నిక - కొత్త ప్రధాని ముందు అనేక సవాళ్లు



ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధానమంత్రిగా వరుసగా రెండోసారీ పాక్ ముస్లింలీగ్-నవాజ్ పార్టీ అగ్రనేత షెహబాజ్ షరీఫ్ ఎన్నికయ్యారు. 72 ఏళ్ల షెహబాజ్ దేశ 33వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కూటమి తరపున షెహబాజ్ ప్రధాని పదవికి పోటీపడ్డారు. షెహబాజ్‌కు పోటీగా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ అభ్యర్థి ఒమర్ అయూబ్‌ఖాన్ బరిలో దిగారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో ఆదివారం జరిగిన ఓటింగ్‌లో షెహబాజ్ షరీఫ్‌కు అనుకూలంగా 201 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి అయూబ్‌ఖాన్‌కు మద్దతుగా కేవలం 92 ఓట్లు మాత్రమే వచ్చాయి. దాంతో షెహబాజ్ ప్రధానిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. షెహబాజ్ షరీఫ్ నేడు ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. షెహబాజ్ సోదరుడు, మూడు సార్లు ప్రధానమంత్రిగా చేసిన నవాజ్ షరీఫ్ కూడా పార్లమెంట్‌కు ఎన్నికయినప్పటికీ పూర్తిస్థాయి మెజార్టీ వస్తేనే ప్రభుత్వాన్ని నడుపుదామని ఆయన భావించారు. ఇదే విషయాన్ని ఆయన కూతురు మరియం షరీఫ్ చెబుతూ సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించడం నవాజ్ షరీఫ్‌కు ఇష్టం లేదని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం పడిపోయిన తర్వాత కొద్ది కాలం షెహబాజ్ సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపారు. ప్రధానిగా ఉన్న సమయంలో ఐఎంఎఫ్‌ను ఒప్పించి ఆర్థిక ప్యాకేజీని తీసుకురావడం ఆయన సాధించిన వాటిల్లో కెల్లా పెద్ద విజయం. అయితే ఐఎంఎఫ్ చెప్పిన వ్యవస్థాగత సర్దుబాట్లు కారణంగా పాకిస్తాన్‌లో ద్రవ్యోల్బణం 34 శాతానికి దాటింది. ధరలు ఆకాశన్నంటాయి. పాకిస్తాన్ రూపాయి విలువల పడిపోయింది. అయితే ఈ పరిస్థితికి అంతకుముందున్న ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వ విధానాలే కారణమని షెహబాజ్ విమర్శించారు. రాజకీయ వేత్తగా కన్నా మంచి పరిపాలకుడిగా షెహబాజ్‌కు పేరుంది. అంతకుముందు పంజాబ్ ముఖ్యమంత్రిగా వరుసగా మూడు సార్లు పని చేశారు.

### షెహబాజ్ ముందున్న సవాళ్లు

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ సంక్షోభంలోనే ఉంది. రోజురోజుకూ పరిస్థితి దిగజారుతోంది. ద్రవ్యోల్బణం 30 శాతం వద్ద ఉంది. వృద్ధి రేటు కేవలం రెండు శాతం మాత్రమే ఉంది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడం, పెరిగిన ధరలకు కళ్లెం వేయడం షెహబాజ్ ముందున్న ప్రథమ కర్తవ్యం

ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న ఆర్థిక ప్యాకేజీ ఒప్పందం మరో నెల రోజుల్లో ముగియనుంది. దీన్ని కొనసాగించాల్సిన అవసరం ఉంది. అయితే షెహబాజ్‌కు ఐఎంఎఫ్‌తో మంచి సంబంధాలే ఉండడంతో దీన్ని సాధించగలరని అందరూ భావిస్తున్నారు.

ఇటీవల కాలంలో శక్తివంతమైన పాకిస్తాన్ మిలటరీ రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం లేదు. కానీ గతంలో మూడు సార్లు ప్రభుత్వాన్ని మిలటరీ పడగొట్టింది. అయితే తన సోదరుడు నవాజ్ షరీఫ్‌తో పోల్చుకుంటే మిలటరీతో షెహబాజ్‌కు మంచి సంబంధాలే ఉన్నాయి.

ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేందుకు నేషల్ ఎయిర్‌లైన్స్ లాంటి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించడం, విదేశీల నుండి పెట్టుబడులను ఆకర్షించడం కూడా ముఖ్యమైనవి. అయితే షెహబాజ్‌కు సౌదీ అరేబియా, ఖతార్ ప్రభుత్వ అధినేతలతో మంచి సంబంధాలు కల్గి ఉండడంతో అక్కడ నుండి పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉంది.

# సిమ్లాలో రెడ్ అలెర్ట్

### భారీ వర్షాలు.. రోడ్లు మూసివేత



హిమాచల్ ప్రదేశ్‌లోని వాతావరణ శాఖ సిమ్లాతోపాటు పలుచోట్ల వర్షం, హిమపాతం కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించింది. మార్చి 3వరకు రాష్ట్రంలో ప్రతికూల వాతావరణం నేపథ్యంలో ప్రజలకు హెచ్చరికలు జారీ చేయబడింది. శనివారం అనేక ప్రాంతాల్లో వర్షం, భారీ హిమపాతం కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతోపాటు కులు జిల్లాలో భారీగా మంచు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇక వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కులు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను శనివారం మూసివేశారు. అయితే వార్షిక పరీక్షలు జరుగుతున్న పాఠశాలల్లో పరీక్షలు కొనసాగుతున్నాయి. మిగిలిన విద్యాసంస్థలు శనివారం పూర్తిగా మూసివేయబడ్డాయి. భారీగా మంచు కురుస్తుండటంతో జిల్లాలో ట్రాఫిక్ స్తంభించింది. అదే సమయంలో పలు రహదారులపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పర్యాటకుల కోసం అటల్ టన్నెల్ కూడా మూసివేయబడింది. హిమపాతం కారణంగా సోలాంగ్ నాలాలోని రోడ్లు కూడా మూసుకుపోయాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థ స్తంభించింది. హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు, ఎత్తైన ప్రాంతాలలో మంచు కురుస్తున్నందున నాలుగు జాతీయ రహదారులతో సహా 350 రహదారులను మూసివేశారు. భారీ వర్షాలు, హిమపాతం కారణంగా హిమాచల్ ఉష్ణోగ్రతలు కూడా భారీగా పడిపోయాయి. హిమాచల్ ప్రాంతం మొత్తం చలిగాలుల్లో చిక్కుకుంది.

# ఎండా వానా ఎక్కువే!

### ప్రజలను అలెర్ట్ చేస్తున్న ఐఎండీ




దేశ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు భారత వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే వర్షాకాలంలో దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మే తర్వాత పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో, లానినా పరిస్థితుల ప్రభావం తగ్గుతుందని.. ఈ ఏడాది రుతుపవనాల సమయంలో దేశంలో వర్షాలు భారీగానే కురుస్తాయని ఐఎండీ ప్రకటించింది. ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర మీడియాతో మాట్లాడుతూ 'వచ్చే వర్షాకాలంలో భారీగా వర్షాలుపడే అవకాశం ఉంది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఈ వేసవికాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఈశాన్య ద్వీపకల్ప భారతదేశం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశాలోని అనేక ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఇక మార్చిలో దేశంలో సాధారణంకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాల సగటు 29.9 మి.మీలో 117 శాతంకంటే ఎక్కువ ఉంటుంది. ఇక మార్చినుండి మే మధ్యకాలంలో దేశంలోని చాలా ప్రాంతాలలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది' అని తెలిపారు. అయితే, ప్రస్తుతం ఉన్న ఎల్‌నినో పరిస్థితులు వేసవి కాలం తరువాత తటస్థంగా మారే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ డైరెక్టర్ తెలిపారు.

### ఫలించిన అమెరికా ఒత్తిడి

# కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే

వాషింగ్టన్: కాల్పుల విరమణ పాటించాలని ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ సమాజం తెస్తున్న ఒత్తిడి ఫలించింది. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారిని విడిపించాలని ఇజ్రాయెల్‌పై అమెరికా సైతం ఒత్తిడి పెంచుతోంది. మరోవైపు గాజాలో పరిస్థితులు దారుణంగా ఉండడం, యుద్ధం కారణంగా ఆహార సరఫరా కూడా లేక ఆకలి చావులు సంభవించే పరిస్థితి ఉండడంతో ఇజ్రాయెల్‌పై ఐక్యరాజ్యసమితితో పాటు అన్ని వైపుల నుండి ఒత్తిడి వస్తోంది. ఈ క్రమంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా ఉన్నతాధికారి తెలిపారు. అయితే, తన వైఖరిని హమాస్ ఇంకా స్పష్టం చేయలేదన్నారు. "బందీలను విడిచిపెట్టేందుకు అంగీకరిస్తే... ఆరువారాల పాటు కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంది. ప్రస్తుతం బంతి హమాస్ కోర్టులో ఉంది. బందీల్లో వృద్ధులు, మహిళలు, గాయపడినవారు, అనారోగ్యంతో బాధపడే వారు ఉన్నారు. వాళ్లను విడిచిపెట్టేందుకు హమాస్ అంగీకరిస్తే కాల్పులు విరమణ తక్షణం అమల్లోకి వస్తుంది" అని తెలిపారు. మార్చి 10 నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే... ఇరువర్గాల మధ్య ఒప్పందం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు యుద్ధం కారణంగా గాజాలో తీవ్ర ఆహార సంక్షోభం తలెత్తింది. మానవతా సాయం అందించే యూఎన్ ట్రక్కులపై దాడులు జరుగుతుండటంతో గాజావాసులకు ఉపశమనం కలిగించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. శనివారం మూడు సైనిక రవాణా విమానాల సాయంతో 88 వేల ఆహార పొట్లాలను జారవిడిచింది.


బీసీ సోదరులారా..
లక్షలాదిగా తరలిరండి!
ప్రత్యేకతలు: దేశంలోనే
అతి పెద్ద బీసీ మహాసభ
ప్రత్యేక డిక్లరేషన్‌ను సమర్పించనున్న
54 సాధికారిక కమిటీలు
జయహో
బీసీ
అని గర్జించండి!!
తేదీ : మార్చి 5, 2024
స్థలం : మంగళగిరి
తెలుగుదేశం అధినేత
నారా చంద్రబాబు నాయుడు గారిచే
బీసీ డిక్లరేషన్ ప్రకటన
జయహో బీసీ మహాసభను విజయవంతం చేయండి
బీసీ అంటే తెలుగుదేశం... తెలుగుదేశం అంటే బీసీ అని చాటండి